కంబిధర్మవరం కొట్నర్
బెంగుళూర్ బెనారస్
పట్టుచీరలకు
పేరు పొందిన
మెహర్ క్లాత్ షాప్
గవర్నరుపేట — విజయవాడ-2
ఫోన్ నెం. 5948

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 501 FOUNDER DESODDARAKA K. NAGESWARA RAO సంపుటం 54. సంచిక 222

ఆయుర్వేద ఇంజక్షన్లు
లహసాన్ : వెల్లుల్లి నుండి తయారుచేయబడినది. నట్టవాతము, సర్వాంగవాతము, రక్తపుపోటు, పార్శ్వపు నొప్పి, కండ్లకలక, బిడ్డలు కలుగుటకు, మూర్ఛ వ్యాధులు మొదలగునవి.
మల్లికాంప్లెక్సు : అత్యంత అమృతమూలికలనుండి తయారు చేయబడినది. 'బి' కణములను పోషించు కలవరికి అన్నవితము. నరములకు శక్తి, పురుషులు, పిల్లలు, పెద్ద, స్త్రీలకు మొదలగు వారికి ఉపయోగించుకు
ఇండియన్ మెడిసిన్ హౌస్, విజయవాడ-2

విజయవాడ. బుధవారం 15-11-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 12 పైసలు

కృష్ణా, శ్రీకాకుళం, చిత్తూరులలో మద్యనిషేధం తీవ్రంగా అమలు

జిల్లా కొత్తప్రత్యేకాధికారి, అదనపు సిబ్బంది నియామకం: మంత్రి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 14

మద్యపాన నిషేధ చట్టాన్ని ఉల్లంఘించడం అధికమైనందువల్ల శ్రీకాకుళం, కృష్ణా, చిత్తూరు జిల్లాలలో ఈ చట్టాన్ని గట్టిగా సక్రమంగా అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకొక ప్రత్యేకాధికారిని అదనపు సిబ్బందిని నియమించడానికి నిశ్చయించింది.

ఈ కొత్త ఏర్పాటు డిసెంబర్ 1 నుంచి అమలులోకి వస్తుంది.

వీరికి సహాయంగా ఈ మూడు జిల్లాలలో పోలీసు బళాలలాగ జిల్లాస్థాయి మద్యనిషేధ బళాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. అంతేగాక, మద్యనిషేధ కేంద్రాలు ఎక్కువ చేయడానికి కూడా నిర్ణయమైనది. ఈ విషయాలను రాష్ట్ర మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణ పత్రికా విలేఖరులకు నేడు వెల్లడించారు.

జిల్లా మద్యనిషేధ శాఖాధికారులుగా చిత్తూరు, నెల్లూరు ఆర్. డి. వో. హోదా గలిగిన వారిని శ్రీకాకుళం జిల్లాకు డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటు శాఖకు చెందిన అధికారిని ఒకరిని నియమించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం అన్ని జిల్లాలపై అధికారం కలిగిఉన్న ఇరువురు మద్యనిషేధ అధికారులు తక్కిన మిగిలిన జిల్లాలకు మాత్రమే అధికారం కలిగి ఉంటారు.

ఈ మూడు జిల్లాలలో క్రొత్తగా నియమించబడుతున్న అధికారులు మద్యనిషేధం ఎంత గట్టిగా అమలు చేయగలో పరీక్షించి, ఆంధ్ర ప్రాంతంలో ఉన్న మిగిలిన సిబ్బంది జిల్లాలలోకూడా దానిని గట్టిగా అమలు జరపేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయగలమని శ్రీ సత్యనారాయణ చెప్పారు.

ఆదనపు సిబ్బందిని నియమించవలసినదిగా ఉత్తర్వులు అప్పుడే జారీచేయడం జరిగిందని ఈ ఉత్తర్వులు అనుసారంగా 43 మంది సబ్‌ఇన్స్పెక్టర్లు, 83మంది హెడ్ కానిస్టేబుళ్లు, 237 మంది మద్యనిషేధ రక్షకుల నియామకం జరుగుతుందనీ ఆయన వివరించారు.

ఈ మూడు జిల్లాలలో మద్యనిషేధ ఉల్లంఘన నేరాల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నదనీ, ముఖ్యంగా దొంగ సారా వ్యాపారం పొంచిఉందనీ మంత్రి పేర్కొన్నారు.

మద్యనిషేధం అమలు చేయడానికి ఎక్కువగా ముగ్గురు జిల్లా కేంద్రాలలో ఒక సబ్‌ఇన్స్పెక్టరు, ఒక సహాయోద్యోగి, పదిమంది మద్యనిషేధ రక్షకులు నియమింపబడతారు.

మద్యనిషేధ కేంద్రాల సంఖ్య పెంచిన పిమ్మట, కృష్ణాజిల్లాలో 22 కేంద్రాలు, చిత్తూరు జిల్లాలో 22 కేంద్రాలు శ్రీకాకుళం జిల్లాలో 27 కేంద్రాలు పని చేస్తాయి. ప్రతి కేంద్రంలో ఒక సబ్ ఇన్స్పెక్టరు, ఒక సహాయోద్యోగి, పదిమంది రక్షకులు ఉంటారు.

అదనపు సిబ్బందిని ప్రస్తుతమున్న రిక్రూట్‌మెంటు నియమాలనే నియమిస్తామనీ, కొత్తవారిని నియమించడం జరుగదనీ ఆయన స్పష్టం చేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో మైనారిటీ వర్గాలు

లోక్‌సభ ఆందోళన

న్యూఢిల్లీ, నవంబర్ 14: తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకవర్గాలకు భద్రత లేకుండా పోవడంపట్ల లోక్‌సభవారు నేడు ఆందోళనను వెలిబుచ్చారు.

అల్పసంఖ్యాకవర్గాలపట్ల సవ్యమైన వైఖరి ప్రదర్శించవలసిందిగా పాకిస్తాన్‌కు నచ్చచెప్పడానికి చేసిన ప్రయత్నాలు ఫలప్రదం కాలేదని కార్మిక, పునరావాస మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో పేర్కొన్నారు. తూర్పుపాకిస్తాన్‌నుంచి శరణార్థులు భారత దేశానికి వస్తూనే ఉన్నారన్నారు.

పోలీసుల విధులు

ఉపరాష్ట్రపతి హితవు

బవుంటులచు, నవంబరు14: దేశంలోని వివిధ వర్గాల ప్రజల మధ్య శాంతి పరిరక్షణలో పోలీసులు ప్రముఖపాత్ర నిర్వహించవలసి ఉన్నదని ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ పేర్కొన్నారు.

భారత పోలీసు అధికారుల సుద్దేశించి ఉపరాష్ట్రపతి ప్రసంగించారు. ప్రజలతో వ్యవహరించేటప్పుడు పోలీసులు కట్టుబిట్టంగా ఉన్నామార్గంగా ఉండరాదన్నారు. అధికారాన్ని సవ్యంగా పొందాలా అమలు పరచాలన్నారు.

నిత్యావసర వస్తువుల రెండవ సవరణ బిల్లు

ప్రవేశపెట్టడానికి లోక్‌సభ ఆమోదం : శ్రీ రంగా అభ్యంతరాలు తోసివేత

న్యూ ఢిల్లీ, నవంబరు 14:

నిత్యావసర వస్తువుల (రెండవ సవరణ) బిల్లును ప్రవేశపెట్టడానికి లోక్‌సభ నేడు ఆమోదించింది. ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా తెలిపిన అభ్యంతరాన్ని 193-39 ఓట్ల తేడాతో సభవారు త్రోసివుచ్చారు.

ఈ యేడాది ప్రారంభంలో ప్రభుత్వం జారీ చేసిన రెండు అర్డినెన్సుల స్థానంలో ప్రవేశపెట్టడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

ఇంతకు పూర్వం పలు ఆవశ్యక ధాన్యాలు, వంటనూనెలు, కేరసీనూ నిత్యావసరాలకుబదులు నిత్యావసర వస్తువులు నన్నింటిని జిల్లా అధికారులు స్వాధీనం చేసుకునే అధికారం ఈ బిల్లు ద్వారా లభిస్తుంది.

ఈ చట్టం క్రింద చేసే నేరాలు శిక్షార్హమైనవని. జైలుశిక్షను మూడు నుంచి ఆరు నెలల వరకు పెంచవచ్చును.

ఈ బిల్లును శ్రీ రంగా వ్యతిరేకిస్తూ, బిల్లులో పేర్కొన్న ప్రకారం చట్టాన్ని పరిరక్షించడం అనుకూలమని, తమ పార్టీ అన్ని రకాల కంట్రోళ్లకు వ్యతిరేకమని అన్నారు.

ఈ చట్టం వల్ల అవినీతి పరులైన అధికారులకు, నిరక్షరాస్యులైన పరిపాలకులకు మధ్యనే ఎంతకీ ప్రయోజనం లేదని ఆయన చెప్పారు.

చట్ట పనితీరు గురించి ప్రభుత్వం ద్వారా సభవారికి ఎట్టి వివరాలు అందలేదని, కొంత మంది ముఖ్యమంత్రులు, ఆహార మంత్రులు సమావేశమై కేంద్రంతో మంతనాలు జరిపిన ఫలితంగా చట్టాన్ని పాడిగొన్నా ప్రభుత్వం ఈ బిల్లు తెచ్చిందని శ్రీ రంగా అన్నారు.

బిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతి పొందిన వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ మాట్లాడుతూ, అన్ని విషయాలు పరిశీలించే చట్టపరం శ్రీ రంగా అభ్యంతరాలను దృష్టిలో పెట్టుకుంటామని చెప్పారు.

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మాన యోచన విరమణ

న్యూఢిల్లీ, నవంబరు 14: ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని పంకజ్ దీక్షిత్ అతివాద పక్షాలు వారు నేడు తమ ప్రయత్నాన్ని ప్రస్తుతానికి విరమించుకున్నారు.

ప్రతిపక్ష నాయకులు కొందరు తమలో తమ సంప్రదించుకున్న తర్వాతనే ఈ నిర్ణయం చేసుకున్నారు. జనసంఘం మరియు కొన్ని పక్షాలవారు అయితే ఈ అవిశ్వాస తీర్మానాన్ని తేవడంపట్ల సమంజసత చూపలేదని తెలుస్తోంది.

సి. పి. ఐ. (మిత) సి. పి. ఐ. (అతి) ఎస్. ఎస్. పి. పక్షాలు ప్రభుత్వాన్ని అభినందించి, తరువాత నోటీసు లిచ్చారు గనినేలు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత అవిశ్వాసతీర్మాన ప్రతిపాదనే రాలేదు.

హైదరాబాద్, నవంబరు 14: రాష్ట్రపతి సంయుక్త సోషలిస్టు పార్టీ వార్షిక మహాసభ కర్నూలులో, మహాసభలో డిసెంబరు 16, 17 తేదీలలో జరుగుతుంది.

దీనికు పోలీసు శాఖమంత్రి శ్రీ రామానందతీర్థ, రాజ్యసభలో ఎస్. ఎస్. పి. పక్షం నాయకుడు శ్రీ పి. మురహరి, ఈ సభకు హాజరవుతారు.

పండిట్ నెహ్రూ 78 వ జయంతి

శాంతివనంలో రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల నివాళి

న్యూఢిల్లీ, నవంబర్ 14 జవహర్‌లాల్ నెహ్రూ 78వ జయంత్యుత్సవ సందర్భంగా రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీలు నేటి ఉదయం శాంతివనానికు వెళ్ళి అక్కడి నెహ్రూ సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచారు.

కేంద్రమంత్రులు శ్రీ పూనాచ, శ్రీ కె. కె. షా, డాక్టర్ కరణ్‌సింగ్, శ్రీ జగన్నాథరావు శ్రీ ఇక్బాల్‌సింగ్‌లు, ఢిల్లీ లెఫ్టినెంట్‌గవర్నర్ శ్రీ ఎ. ఎస్. జాలు కూడా శాంతివనికు వెళ్ళి సమాధిపైన పుష్పగుచ్ఛాలు ఉంచారు.

శాంతివనీలో గుల్మోహర్ మొక్కలను రాష్ట్రపతి, ప్రధాని నాటారు. ఢిల్లీలోని 170 పాఠశాలలకు చెందిన విద్యార్థులు 170 మొక్కలను నాటారు.

శాంతివనీకు ఎదురుగా గలరింగ్ రోడ్డులో నెహ్రూ ఫోటోగ్రాఫుల ప్రదర్శకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రదర్శనను ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషనువారు ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి, ప్రధాని ప్రగంటకు పైగా ప్రదర్శనను తిలకించారు. నెహ్రూ బాల్యంనుంచి స్వర్గస్థులయేవరకుగల చిత్రాలు ఆ ప్రదర్శనలో ఉన్నాయి.

మనతోమాట

కొత్త మంత్రుల నియామకం

ప్రతి పక్షాల విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు14: నిన్న ప్రమాణస్వీకారంచేసినముగ్గురుఉపమంత్రులనుసహాయమంత్రులుగా వ్యవహారాల మంత్రి డాక్టర్ రామమనోహర్ సింగ్ నేడు లోకసభకు పరిచయం చేసినప్పుడు ప్రతిపక్ష సభ్యులు విమర్శనా పూర్వకంగా వ్యాఖ్యానాలుచేశారు.

శ్రీ నాథ్‌పాయ్ (పి. ఎస్. పి.) మాట్లాడుతూ 'దేశంలో కల్లా పెద్ద ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీగా ఢిల్లీ మారిందా అని ప్రశ్నించారు. సాధారణంగా ప్రతివారు ఉపమంత్రులకు స్వాగతం చెబుతారు. కాని దేశ అవసరాల దృష్ట్యా వారి నియామకం అనవసరమన్నారు పార్టీనుంచి విడిపోకుండా ముందుగానే ఆ విధంగానే నిరోధించడం జరుగుతోందని ఆయన అన్నారు. ఆ సమయంలో వెనుక సీట్లలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు మంత్రి వర్గాన్ని యింకా విస్తరించండి అని కేకలు వేశారు.

పోర్టుపోలియో లేని మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హాను పేరెత్తకుండా శ్రీ మధులిమాయే (ఎస్. ఎస్. పి.) ప్రస్తావించి, ఒక కాబినెట్‌మంత్రియే ఇంకా నిరుద్యోగంలో ఉండగా, కొత్త మంత్రులను నియమించడం ఎందుకని ప్రశ్నించారు.

ఇది చర్చకు సమయం కాదంటూ సభాపతి తరువాతి చర్చనీయాంశాన్ని తీసుకున్నారు.

పాకిస్తాన్‌కు చైనానుంచి 250 టాంకులు, 120 మిగ్‌ల స్థానంలో

రెండు డివిజన్లకు వలసిన మొత్తం సైనికసామగ్రికూడా సరఫరా

లోక్‌సభలో శ్రీ స్వరణ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 14:

1965లో భారత్, పాకిస్తానులమధ్య సరిహద్దు సంఘర్షణ జరిగిన సమయంలో చైనా పాకిస్తానుకు రెండు డివిజన్లకు కావలసిన పూర్తి ఆయుధ సామగ్రిని, 250 టాంకులను, 120 మిగ్ విమానాలను, రెండు సాక్యాడ్రన్లు ఐ ఎల్. 28 బాంబర్ విమానాలను సమకూర్చింది.

ఈ విషయాన్ని భారత రక్షణశాఖా మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్ సభలో వెల్లడించారు.

ఇవిగాక శతఘ్నులు, శకటాలు, మందుగుండు సామగ్రి, విమానాల విడిభాగాలను కూడా చైనా పెద్ద ఎత్తున పాకిస్తాన్‌కు యిచ్చినట్లు ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌లో ఆయుధ కర్మాగారాల నిర్మాణానికికూడా చైనా సహాయ పడుతున్నట్లు తెలిసిందన్నారు.

1965 నుంచి చైనా పాకిస్తాన్‌కు కొన్ని కోట్లడాలర్లు మేరకు ఆర్థిక సహాయం చేసినదని సైనిక పరికరాలు, ఇతర సామగ్రికూడా ఇచ్చినదని ఆయన చెప్పారు.

చైనా పాకిస్తాన్‌కు చేసిన సహాయాన్ని ప్రభుత్వం గమనించినదన్నారు.

---:o:---

ఎలందులో విద్యార్థుల రాళ్లవర్షం

ఒక స్త్రీ, ఒక బాలునికి గాయాలు

హైదరాబాద్, నవంబరు 14: ఖమ్మం జిల్లాలోని ఎలందులోని విద్యార్థులనిన్న వీధి దీపాలపై రాళ్ళ విసిరారని, తత్ఫలితంగా ఒక స్త్రీకి, ఒక బాలునికి గాయాలు తగిలాయని ఇక్కడకు అధికారయుతంగా అందిన వార్త వల్ల తెలిసింది.

పాఠశాలల్లో రుసుములు పెంచింపుకు నిరసనగా వరంగల్, ఖమ్మం, నిజామాబాదు జిల్లాలలో యింకా పమ్మె కొనసాగుతున్నది.

---:o:---

అస్సాంలో భూకంపం

షిల్లాంగ్, నవంబర్ 14: షిల్లాంగ్, గౌహతి పట్టణాలలో సహా అస్సామ్‌లోని పెక్కు ప్రాంతాలలో నేటి ఉదయం 5-30 గంటలకు భూకంపం సంభవించింది.

తలుపులు, కిటికీలు విరిగిపడిపోయినందున నిద్రిస్తున్నవారు మేల్కొన్నారు. భూకంపం 30 సెకన్లపాటు వున్నది.

ఆస్తినష్టం జరిగినట్లు ఇంకా వార్తలు రాలేదు. గత అరుదాజులలో భూకంపం సంభవించడం ఇది రెండవసారి.

ఈ నెలాఖరులోగా బెంగాల్ శాసనసభ సమావేశం

ముఖ్యమంత్రికి గవర్నర్ లేఖ

కలకత్తా, నవంబర్ 14:

బిలాబలాల పరీక్షకుగాను పశ్చిమబెంగాల్ శాసనసభను నవంబర్ నెలాఖరులోగా సమావేశపరచవలసిందని రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర, ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీకి సూచించినట్లు తెలుస్తున్నది.

డిసెంబర్ 18 వ తేదీ శాసన సభను సమావేశ పర్చాలన్న మంత్రివర్గ నిర్ణయాన్ని నిరసిస్తూ ఎనిమిదిమంది, 'రాజ్యాంగం పత్రమంగా పనిచేయాలంటే' శాసన సభను తక్షణం సమావేశ పర్చవలసిన అవసరం ఏర్పడిందని గవర్నర్ చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ గత రాత్రి గవర్నర్ భవనంనుంచి వచ్చిన వెంటనే ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ పంపినట్లు తెలియవచ్చింది. శ్రీ అజయ్ ముఖర్జీ వేడి ఉదయం ఢిల్లీనుంచి వచ్చినకు వచ్చిన ఆ లేఖ అందుకున్నారు.

గవర్నర్ లేఖపై ఇప్పటివరకు పత్రికలకు ముఖ్యమంత్రి మరి కొందరు మంత్రులు నేడు సమావేశమైనారు.

ప్రస్తుతం పశ్చిమబెంగాల్ మంత్రులలో అధిక సంఖ్యాకులు నవంబర్ 17 నాటికి లండన్ లేదా రాజధానులో లేరు. వారు నేడు తమ కలకత్తా లేదా రాజధానులకు, ఆ లోపల మంత్రివర్గ సమావేశం ఏర్పాటుచేసి ఈ లేఖ గురించి చర్చించడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి గవర్నర్‌కు లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

నేడు జరిగిన మంత్రివర్గ సమావేశం లేదా ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ ప్రత్యేకంగా విలేఖరులతో మాట్లాడుతూ గవర్నర్‌తో తాము కలుసు కొనడానికి ప్రత్నించామనీ, ఆయన తమను కలుసుకోవడం నిరాకరించారనీ తమ అభిప్రాయం ఆయన చెప్పారు.

ఇటు ఎస్. ఎస్. ఎ. వార్తా సంస్థ లిలా తెలియజేస్తున్నది: పరిస్థితులలో ప్రస్తుత మంత్రివర్గం రాజీనామా చేయవలసిందిగా కోరడం జరిగింది.

రాజ్యాంగ సవరణ బిల్లు

న్యూ ఢిల్లీ, నవంబరు 14: రాజ్యాంగాన్ని సవరించడానికి సంబంధించిన బిల్లుపై సంయుక్త సంఘం నివేదికను సమర్పించడానికి గడువును ఈ సమావేశ ఆఖరులోపల వరకు లోకసభవారు పొడిగించారు.

ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వాణిజ్యం

జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 14: ఆహార ధాన్యాల విషయంలో ప్రభుత్వ వ్యాపారానికి సంబంధించిన విధానంలో ఇంతవరకు మార్పులేదని ఆహార మంత్రి శ్రీ జగజ్జీవన్‌రామ్ నేడు లోకసభలో స్పష్టం చేశారు.

తొలుత ఆహారశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వం ఆహార ధాన్యాల వ్యాపారాన్ని కొనసాగించడం సాధ్యపడదనికేంద్ర ఆహారశాఖమంత్రి గత అక్టోబరు 15వ తేదీన గ్వాలియర్‌లో ఒక ప్రకటన చేసినట్లు వచ్చిన వార్తలు నిజంకాదని చెప్పారు.

కలకత్తా స్టేషన్లో వ్యధగా వున్న ధాన్యాలనిల్వలు

వర్తకుల అనుచిత వైఖరి దృష్ట్యా కేంద్రం స్వాధీనం : లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 14: మార్కెట్ ధరలు పెరగవచ్చున్న భయంతో హర్యానా, కలకత్తా స్టేషన్‌లలో కొంతకాలంగా పడివున్న వేలాది బస్తాల పప్పు దినుసులను గోదాము వ్యాగన్ల నుంచి వర్తకులు దింపుకోనందువల్ల ఎట్టి చర్యలు చేపట్టుకుంటున్నది తెలియరచవలసిందిగా రైల్వే, ఆహార మంత్రిత్వ శాఖలను ఢిల్లీ కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడిక్కడ లోకసభలో చెప్పారు.

వర్తకులవైఖరి కారణంగా పప్పు దినుసులను స్వాధీనం చేసుకున్నదీ లేనిదీ కూడా తెలియపరచవలసిందిగా కోరినన్నారు.

శ్రీ జ్యోతిర్మయీబసు అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, కలకత్తా మార్కెట్లోను, పశ్చిమబెంగాల్లోను, పప్పు దినుసుల కొరతగా వున్నందున ఒక్కడి వర్తకుల వైఖరికి ప్రభుత్వంనుంచి సానుభూతి లభించలేదని చెప్పారు.

పప్పు దినుసులకు కొరత ఏర్పడిన సమయంలో నేలా టబ్బులు రైలు వ్యాగన్లలో వృధాగా పడివుండడం విచిత్రమైన పరిణామమని, ధరలు పెరుగుతాయన్న భయంతో వాటిని కొనుగోలు చేసుకున్న వర్తకులు వ్యాగన్లనుంచి దింపుకోవడానికి నిరాకరిస్తున్నారని, ఈ వార్తలు తమకు చేరగానే పరిస్థితిని అరికట్టవలసిందిగా ఎట్టి చర్యలు చేపట్టకోవలసి పరిశీలించవలసిందిగా తన మంత్రిత్వశాఖను, రైల్వేమంత్రిత్వశాఖను అడిగానని శ్రీ జగజీవన్‌రామ్ తెలిపారు.

శ్రీ కె. ఎల్. గుప్తా అడిగిన పలు ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ హర్యానా వర్తకులు పంపిన మొక్క జొన్న విషయంలో అధికారయుతం కాని పద్ధతుల్లోద్వారా వాటిని కలకత్తాకు పంపడంవల్ల స్వాధీనపరచుకోవలసి వచ్చిందనీ ఉత్తర్వులు పంపినట్లు చెప్పారు.

మంత్రి ప్రకటనకు శ్రీ గుప్తా అభ్యంతరం తెలిపి, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అభ్యర్థనపై హర్యానా వర్తకులు మొక్కజొన్నలు పంపగా, కేంద్ర ప్రభుత్వం స్వాధీనపరచుకోవడం అన్యాయమని అన్నారు.

హర్యానా వర్తకుల పన్నుల్లో చెల్లలేదని తెలియలేదనీ, ఆందుచే నిల్వలను స్వాధీనపరచుకోవలసిందిగా ఉత్తర్వు చేశామనీ, నిల్వలు పాడయి పోలేదనీ మంత్రి వివరించారు.

కలకత్తాలో ప్రజలు తిండి గింజలు లేక అలమటిస్తుండగా, హావురాస్టేషన్‌లో 235 వ్యాగన్ల బజ్రా, 450 వేల మణుగుల పప్పు పాడయిపోవడానికి అనుమతించడం అనుచితమని జ్యోతిర్మయీబసు విమర్శించారు.

శ్రీ బసు ప్రశ్నలు అదే పనిగా అడగడం, శ్రీ జగజీవన్‌రామ్ విసుగుదలతో సమాధానాన్నివ్వడం కారణంగా సభలో కొద్దిసేపు గందరగోళం ఏర్పడింది. మంత్రి 'నాన్‌సెన్స్' అన్న పదం వినియోగించవలసిన ఇద్దరు, ప్రతిపక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. సభాపతి జోక్యం చేసుకున్న ఫలితంగా గందరగోళ స్థితి సమసిపోయింది.

రెండుకోట్ల రూపాయల విలువ గల హర్యానా మొక్కజొన్న కలకత్తా స్టేషన్‌లో వృధాగా పడివున్నదని ఒక సభ్యుడు చెప్పారు.

తొలుత ఆహారశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, గత రెండేళ్లలోను దుర్భిక్ష స్థితి ఏర్పడినందువల్ల ఆహారధాన్యాల రవాణాలో కొంత వృధా అయిన మాట వాస్తవమేనని అనేక సందర్భాలలో టార్పాలిన్ వ్యాగన్లలోని ఆహారధాన్యాలు రవాణా చేయడం జరిగిందని టార్పాలిన్ కప్పినప్పటికీ కొంత భాగం పాడయ్యి పోయినదని చెప్పారు.

నెం. 24 నకు సొల్యూషన్

1. Amusement; 2. Desire; 3. Potentiality; 4. Curiosity; 5. Destiny; 6. Wisdom; 7. Justifies; 8. Harmony; 9. Hate; 10. Society; 11. Moral; 12. Nerdy; 13. Poets; 14. Rational; 15. Supreme; 16. Unsought; 17. Virtues.

Litquiz Private Ltd. Alankar, Balaram St., Bombay-7

(మిగిలా 3 వ పేజీలో)

రబ్బరు స్టాంపులు

మీ అడ్రసు రబ్బరు స్టాంపు, రు. 2–50 బుక్‌పోస్టు, రిజిస్టర్డు వగైరాలకు 14 స్టాంపుల సెట్ రు. 3–50 ఏజెంట్లు కావలెను విజయ ప్రింటింగ్ ప్రెస్, గుంతకల్ (ఎ.పి.)

శావలెను

వెలకు రు. 100 నుండి రు.500 వరకు సంపాదింపుకొనగోరు పార్టు టైమ్ కర్మార్థులు కావలెను. మా టెరిలిన్ హాటింగ్ & పర్సుల శాంపిల్సుకు వ్రాయండి. ఉచితముగానుంచెదము. Kirti Textile Mills, Arya Mohalla, Ludhiana—1. (Pb)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు
టెండరు నోటీసు

పి. డబ్ల్యు. డి లో రిజిస్టర్డు 'ఎ' క్లాస్ కంట్రాక్టర్లు మరియు పేర్కొన్న పరమాల నుండి 12—12—1967 తేది సా. 3 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కంట్రాక్టు ఫారము లంప్‌సమ్.

పనిపేరు 1. సికింద్రాబాద్, లాలాపేట ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు మెయిన్ డయిరీవద్ద సిబ్బంది నివాస గృహములు కట్టుట. ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు సైట్ లాలాపేట, సికింద్రాబాద్—17 నందు 4 సివియర్, 8 జూనియర్ 32 నాన్ గజిటెడ్ ఆఫీసర్ల నివాస గృహములు కట్టుట.

కంట్రాక్టు మొత్తము: రు. 5,91,200

జరావత్తు మొత్తము: రు. 14800

అమ్మకపువస్తువులతోపాటు టెండరు డాక్యుమెంటు ఖరీదు రు. 20—60 పై

పూర్తి కావలసిన కాలము: ఎనిమిది నెలలు

1. తగిన అధికారులనుండి పొందిన 'ఎ' క్లాసు సర్టిఫికేటు ఫురియు ఫినిషింగ్ కాస్టు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలు చేసిన తరువాతనే టెండరు డాక్యుమెంట్లు జారీచేయబడును. టెండరు డాక్యుమెంట్లు చేయు దరఖాస్తుతో, తముకు లోగడ గల అనుభవము సర్టిఫికేటు కూడా దాఖలు చేయవలెను.

2. ఎగ్జిక్యూటివ్ యింజినీరు, ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, లాలీగూడ పోస్టు లాలాపేట, సికింద్రాబాదు—17 వారి ఆఫీసునుండి తేది 28—11—67నుండి 11—12—67 వరకు పని దినములలో యేవైనా ఆఫీసు పని గంటలలో టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

3. టెండరుడాక్యుమెంట్లు దరఖాస్తులు అందుకొనుఆఖరు తేది 27—11—67

4. పైనతెలిపిన ధరావత్తు మొత్తమును ఈ క్రింద తెలిపిన భాగాలు (బెజరీలో జమ కట్టి, పొందిన ఒరిజినల్ చలానాను టెండరుతో జతపర్చి సమర్పించవలెను.

Cashier for Head 'T. Deposits and advances part II Deposits not bearing interest O her Deposits on account of Departmental and Judicial Deposit, Civil Deposits, Revenue Deposits Earnest money deposit of contractors in favour of the Executive Engineer, Integrated Milk Project, Secunderabad for the work as above.'

కె. రామకృష్ణరావు,
ఎగ్జిక్యూటివ్ యింజనీరు,
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు,
సికింద్రాబాద్ (ఎ.పి.)

సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్

ఎ గవర్నమెంటు అప్ ఇండియా అండర్ టేకింగ్ సెంట్రల్ వేర్‌హౌసింగ్ సంస్థ (R.S

సవరణ

సెంట్రల్ వేర్‌హౌసింగ్ సంస్థ టెండర్ నోటీసు నెం NDL/F803/I (28.10.67 తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటించబడినది) లో టెండర్ ఫారములు అమ్ముటకు సీలివేసిన టెండర్లు తీసుకొనుటకు, సీల్డు టెండర్లు తెరుచుటకు ప్రకటించినతేదీలు ఈ క్రింది విధముగా మార్చబడినవి.

టెండర్ ఫారములు విక్రయము: 17—11—67 పాయింటము 5 గంటల వరకు.

సీల్డు టెండరు ఫారములు పంపించుటకు గడువు: 20—11—67 పాయింట్రము 3 గంటలవరకు.

సీల్డు టెండర్లు తెరుచుట: 20—11—67 పాయింటము 5 గంటలకు

(సి. బాలనాగిరెడ్డి.
సూపరింటెండెంట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పశువుల వేలం నోటీసు

బనవాసి ప్రభుత్వ పశువుల పాంకులోనిది 17మంద్రజాతి దిడువపిపాతులు 18.11.67 తేది ఉదయం 11గంటలనుండి ఫారములవారిగా వేలము వేయబడును. వేలములో పాల్గొనువారు ముందుగా రూ. 100/— డిపాజిట్టు చెల్లించవలయును. గెలుపొందినవారికి డిపాజిట్టు వేలం చివరలో వాపసు చేయబడును. వేలంలో గెలుపొందినవారు సీల్డు టాక్సులతోపాటు పూర్తి సైకము చెల్లించి పశువులను వెంటనే తీసుకొని పోవలయును. ఇతర వివరములు ఈ క్రింది అడ్రసునుండి తెలుసుకొనవలెను:

వి. వెంకటేశ్వరరావు
సూపరింటెండెంటు,
గవర్నమెంటు పశువుల ఫారము,
బనవాసి (వయా) ఎమ్మిగనూరు కర్నూలుజిల్లా.

సర్వే ఆఫ్ ఇండియా

167" W B పెట్రోలు ఫానీ గల రెండు బెడ్ పౌర్టు మీది బస్‌సైడ్ బాక్సీ నిర్మించుటకు ఇండియా ప్రెసిడెంటు తరపున సీనియర్ డైరెక్టర్, సైట్ ప్రెడక్షన్ అండ్ ట్రెయినింగ్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా, పోస్టుబాక్సు నెం. 100F, నెం. 3—6—107 హిమాయత్ నగర్, హైదరాబాద్—29 (ఎ. పి.) వారిచే సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. రూపాంగా లేక మనియార్డరుగా రు. 2/— (తిరుగు జమరాదు) చెల్లించి టెండరు ఫారము మరియు స్పెసిఫికేషనుల సెట్టు పొందవచ్చును. రు. 50/— దరావత్తు క్రింద చెల్లించిన రసీదు జతపర్చిన టెండరు 2 డిసెంబరు 1967 తేదివరకు అందుకొనబడి తేది 4 డిసెంబరు 1967. సా. 3 గంటలకు తెరువబడును. ది సీనియర్ డైరెక్టర్ సైట్ ప్రెడక్షన్ అండ్ ట్రెయినింగ్ సెంటరువారు, యే కారణములు తెలుపకనే దాఖలైన టెండర్లలో దేనినైనా అంగీకరించుటకు లేక నిరాకరించుటకు అధికారం కలిగియున్నారు. davp 511(43)/67

సంపద వృద్ధికై భారత తీసుకోతగ్గ చర్యలు
నెహ్రూ స్మారకోపన్యాస కార్యక్రమంలో బిటిష్ శాస్త్రవేత్త బ్లాకెట్ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 13

పెట్టుబడిపై ఇతోధికమైన ప్రతిఫలం సంపాదించడం మీదనే భారత దేశంలో సంపద అభివృద్ధి రేటు పెరుగుదల ప్రధానంగా ఆధారపడి ఉన్నదనీ, పెట్టుబడి సదుపాయాలు బహు స్వల్పంగా ఉండటమే ఇందుకు కారణమనీ సుప్రసిద్ధ బిటిష్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ పి. ఎం. ఎస్. బ్లాకెట్ నేడు ఇక్కడ చెప్పారు.

ఈ లక్ష్య సాధనకు శ్రీ బ్లాకెట్ మూడు సూత్రాలు సూచించారు. (1) వేటిలో పెట్టుబడి పెట్టాలో వివేకవంతంగా నిర్ణయించుకోవడం. (2) ఉన్నతస్థాయి పేటెంట్లతో, సమర్థవంతమైన నిర్వహణ. (3) ఉత్పత్తి ఖర్చులను అదుపులో ఉంచడం.

నెహ్రూ స్మారకోపన్యాస కార్యక్రమంలో మొట్టమొదటి ప్రసంగం చేస్తూ, ప్రొఫెసర్ బ్లాకెట్ ఈ సూచనలు చేశారు.

పర్యటనలో ప్రధానమంత్రి 17 నిర్మాణాలు నివసించిన తీన్‌మూర్తి భవన్ పబ్లిక్ లైబ్రరీలో నేటి కార్యక్రమం ఏర్పాటు అయింది. కేంద్ర మంత్రులు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, సుమారు వెయ్యిమంది ప్రముఖులు హాజరైన ఈ సభకు రాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ అధ్యక్షత వహించారు.

శ్రీ బ్లాకెట్ సమావేశంలేని ప్రసంగంలో "సైన్స్, టెక్నాలజీ" అన్న విషయంపై ప్రసంగిస్తూ, ఇంకా ఇలా అన్నారు: "పరిమితంగా ఉన్న పెట్టుబడిని, అర్థశాస్త్ర శాస్త్రవేత్తలను, ఇంజినీర్లను వినియోగించుకొని, భారతదేశ సంపదను వీలైనంత ఎక్కువగా అభివృద్ధి పరచడానికి, వేటిలో పెట్టుబడి పెట్టాలో జాగ్రత్తగా నిర్ణయించుకోవాలి. ఈ నిర్ణయం స్వేచ్ఛాయుతమైన మార్కెటింగ్ శక్తులద్వారా జరిగిన లేక ప్రభుత్వ సర్వద్వారా జరిగిన లేక కాంట్రాక్టులద్వారా జరిగినా, నిర్ణయానికి వడంలో చూపే వివేకమీదనే అర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

'అర్థికాభివృద్ధిరేటు కాస్త తక్కువగా వుంటే సమాజ సంక్షేమానికి మరింత దోహదకరిగా ఉండవచ్చునన్న భావం అమెరికా, బ్రిటన్ వంటి పందన్న రాజ్యాలలో కలగటం ఆనవాయితీ అయినప్పటికీ భారత్ విషయంలో అంతటి భావానికి ఎంతమాత్రం ఆస్కారం లేదని నేను బలంగా విశ్వసిస్తున్నాను."

ప్రస్తుతం భారత్‌లో దారిద్ర్యం, జనాభా రుగుదల సమస్యలు అతిజటిలమైనవిగా ఉన్నవని చెబుతూ, "అర్థికాభివృద్ధి కై పర్యవస్యాన్ని త్యాగం చెయ్యడం అవసరమని నా అభిప్రాయం. మానవుడు వాంఛించదగింది కేవలం అర్థికాభివృద్ధిని మాత్రమేకాకపోయినా, ప్రస్తుతం భారతదేశానికి అది అతిప్రధానమైనది" అని శ్రీ బ్లాకెట్ అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన గత 20 సంవత్సరాలలో భారతదేశం అనేకరంగాలలో గొప్ప ప్రగతిని సాధించిందని ఆయన చెప్పారు. అయితే ప్రత్యేకించి వ్యవసాయపారిశ్రామికరంగాలలో మరింత ప్రగతిని పురోగమించాలన్నారు.

"ఈ సందర్భంలో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు అతిముఖ్యమైన పాత్రను నిర్వహించవలసి ఉంది. అయితే వారిపాత్ర డిజైనర్లు, ఉత్పత్తి ఇంజనీర్లు, సేల్స్‌మన్, ఉన్నతస్థాయి మేనేజిమెంటు సిబ్బంది కృషితో భాగం కావాలి. అట్లాకాక వారు తమపాత్రను వంటగా నిర్వహించడానికి పూనుకున్నట్లయితే సందర్భను పృష్ఠించేవారు కాకపోగా, సంపద వాడకందారులు అవుతారు.

"ఎంత మొత్తం పెట్టుబడి పెడుతున్నప్పటి భారత్‌లో ప్రధానమైన విషయం ఇది. ఎంత విధేయంగా పెట్టుబడి పెడుతున్నప్పటి ప్రధానం. జాతీయోత్పత్తి ఎంత అన్నది ముఖ్యంకాదు. ఏమి ఉత్పత్తి చేయాలో అనుకొనడం అవసరం" అని కూడా ఆయన అన్నారు.

1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రివేళ స్వర్గీయ నెహ్రూ "భవిష్యత్తుతో సమావేశం" అంటూ చేసిన ప్రసంగం చెక్కుచెదరని 26అడుగుల రాతిఫలకాన్ని, ప్రొఫెసర్ బ్లాకెట్ ప్రసంగానంతరం రాష్ట్రపతి డా. జాకీర్ హుసేన్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో ఏర్పాటైన ఛాయాచిత్ర ప్రదర్శనను రాష్ట్రపతి, ప్రధానమంత్రి తిలకించారు. 1945. జాన్‌హాంలో నిర్మించబడిన పేటెంట్ కార్యాలయం నేటికీ నెహ్రూ మొదలుకొని 1947 ఆగస్టువరకూ శ్రీ నెహ్రూ కార్యకలాపాలను వివరించే చిత్రాలు అందులో ఉన్నాయి.

టంక్ డయలింగ్ సౌకర్యం

హైదరాబాద్, నవంబరు 14: పూనా—హైదరాబాదుల మధ్య టెలిఫోన్—టేప్ లింకు, తూర్పు కోస్తాలో మద్రాసు, కలకత్తా, విజయవాడలను కలుపుతూ, కొ—యాక్సియల్ కేబిల్ ప్రాజెక్టు, లూప్ లైన్ పూర్తి అయినవెంటనే, హైదరాబాద్‌లో టంక్ డయలింగ్ సౌకర్యం ఏర్పాటు అవుతుంది. టెలిఫోన్సు డిస్ట్రిక్టు మేనేజరు శ్రీ ఎ. వి. రాయుడు, విలేకరులతో మాట్లాడుతూ నిన్న టెలికమ్యూనికేషను విషయంలో నాల్గవ ప్రణాళిక కాలంలో హైదరాబాద్, ఆంధ్ర సుందరాలు గొప్ప అభివృద్ధి సాధించటం జరుగుతుందని చెప్పారు. కొత్త ఎక్స్‌చేంజీలకు భవనాలకోసం స్థలాలు సంపాదించటం జరిగిందని చెప్పారు.

పశ్చిమబెంగాల్‌లో కేంద్రం జోక్యాన్ని సహించబోము
ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 13:

పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం ఏర్పడిన రాజకీయ పరిస్థితిలో కేంద్రం ఏవిధమైన జోక్యం కలిగించుకున్నా రాష్ట్రప్రజలు సహింపబోరనీ, 'రక్తం చిందించి అయినా సరే' దానిని ప్రతిఘటిస్తారనీ, ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నేడిక్కడి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రాజధానిలోని బెంగాలీ మాట్లాడే వారి సభలో ప్రసంగిస్తూ, పశ్చిమ బెంగాలీలోని ఐక్యసంఘటన ప్రభుత్వానికి ప్రజానీకం మద్దతు ఉన్నదనీ, కాంగ్రెస్ అక్కడ నిర్వహిస్తున్న పాత్ర కారణంగా ఐక్యసంఘటనలోని 14 పక్షాలు 'తమకు ఉన్న వివాదాలన్నింటినీ మర్చిపోయాయనీ ఆయన పేర్కొన్నారు.

స్వార్థప్రయోజనపరులైన పక్షాలవారు పశ్చిమబెంగాలులో శాంతిభద్రతల గురించి 'అతిశయోక్తుల' ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు.

'నక్సలీబరీ సమస్య' యిప్పుడు పరిష్కారమైపోయిందని ఆయన చెప్పారు. శాంతిభద్రతల విషయంలో చిత్తం వచ్చినట్లు వ్యవహరించేవారిపై గట్టిచర్యలు గైకొనవలసిందని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ అయిన వన్నారు.

పారిశ్రామికరంగంలో కూడా పరిస్థితి ఎంతగానో మెరుగుపడిందని ఆయన చెప్పారు. ప్రసంగంలో 'ఉభయవర్గాలు అర్థంచేసుకోవాలనే పూనుకున్నవనీ, కార్మికులు 'ఘెరావ్'లకు ఒడిగట్టారని ఆయన అన్నారు. కాని యిటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశంలో నిగ్రహం చూపాలని పారిశ్రామికవేత్తలు, కార్మికులు ఒక అంగీకారానికి వచ్చారనీ, పారిశ్రామికశాంతి త్వరలోనే పునరుద్ధరింపబడుతుందని ఆశిస్తున్నామనీ ఆయన పేర్కొన్నారు.

నీటిపారుదలమంత్రి శ్రీ విశ్వనాథ్ ముఖర్జీ (మితవాద కమ్యూనిస్టు) మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడిన ప్రస్తుత పరిస్థితిలో గవర్నర్ పాత్ర 'రాజ్యాంగవిరుద్ధంగా' పున్నదని విమర్శించారు.

యు. ఎస్. ఐ. వార్తాసంస్థ యిలా తెలియజేస్తున్నది: ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని కూల్చివేయడానికి కేంద్రం, కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్నకుట్ర' ఫలితం కాబోదని ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ, నీటిపారుదల మంత్రి శ్రీ విశ్వనాథముఖర్జీ, వాణిజ్య మంత్రి శ్రీ సుశీలధారా నేడిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

కాంగ్రెస్ నాయకులు, కొందరు స్వార్థపరుల కోరికపై ఐక్యసంఘటనను హేళనం చేసినందుకు శ్రీ సుశీలధార డాక్టర్ పి. సి. ఘోష్‌ను విమర్శించారు.

జ్యోతిబాసు హెచ్చరిక

కుట్రలద్వారా కాంగ్రెస్ తిరిగి అధికారం లోకిహస్తే, ప్రజలు ప్రభుత్వాన్ని 'ప్రతిఘటన జేయ'గలరని, ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న బర్ద్వాన్‌జిల్లాలోని కల్నావద్ద జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రజాస్వామ్య సరిరక్షణకు ప్రజలకు పిలుపు యివ్వబడిందని, కార్మికులు, ఉద్యోగులు, రైతులు, శ్రామిక ప్రజలు సమైక్యంగా ఆందోళనం సాగిస్తారనియాన పేర్కొన్నారు.

మధ్యంతర ఎన్నికలు జరగాలన్న కోరికను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్‌పార్టీకి ప్రస్తుతం శాసనసభలో 127 స్థానాలున్నవనీ, మధ్యంతర ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ సభలయితే 90 స్థానాలు సంపాదించుకోగలదనీ ఆయన తెలిపారు.

ప్రజాస్వామ్య విరుద్ధమైన పద్ధతులద్వారా ప్రస్తుత మంత్రివర్గాన్ని పడగొడితే ప్రజల ప్రతిక్రియ ఏ రూపందాలుస్తుందో చెప్పడం కష్టమనీ, 'భారతలో 'ప్రజాస్వామ్య పరిరక్షణకుపాగే నవీన రాజకీయ పోరాటానికి' అది నాందికాగలదనీ ఆయన చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రజలపార్టీ అని స్వార్థప్రయోజనపరులు, కాంగ్రెస్, అభివృద్ధి నిరోధకవర్గాలకు తెలుసునని, అందువల్లనే కమ్యూనిస్టుపార్టీలేని ఏ ప్రభుత్వాన్నయినా సహించడానికి వారు సిద్ధంగా వున్నారనీ శ్రీ జ్యోతిబాసు విమర్శించారు.

ధాన్యసేకరణ కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, బియ్యం, ధాన్యాల సేకరణకు ప్రభుత్వయంత్రాంగం పూనుకుంటు వినియోగించబడుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ హరేకృష్ణ కోనార్ మాట్లాడుతూ, ఐక్యసంఘటన మంత్రివర్గం పడగొట్టబడిన వెంటనే ప్రజలు రాష్ట్ర కార్యకలాపాలను 'స్వాధీనం చేసుకోవాలనీ, మరుసటిరోజున సార్వత్రిక సమ్మె, హర్తాల్ జరగాలని చెప్పారు.

అజయ్‌కి గవర్నర్ లేఖ
అతి ముఖ్యమైందని
ఆభిజ్ఞుల వెల్లడి

కలకత్తా, నవంబరు. 13: పశ్చిమబెంగాలీ గవర్నర్ శ్రీ ధర్మవీర ఢిల్లీనుండి తిరిగివచ్చాక ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీకి నేటిరాత్రి ఒకలేఖ పంపారని విశ్వసనీయంగా తెలిసింది.

ఇది చాలా "ముఖ్యమైన లేఖ" అని అంటున్నారు.

శ్రీ ముఖర్జీ రేపు ఉదయం ఢిల్లీనుంచి తిరిగివచ్చాక, గవర్నర్‌ను కలుసుకోవచ్చు.

పశ్చిమసీయా పైసమితి మధ్యవర్తిత్వం సమస్యా
—సహకారానికి ఇజ్రేల్ పరతం

సమితిరాష్ట్రాలయం, నవంబరు 13

పశ్చిమాసియాపై సమితి మధ్యవర్తికి యివ్వబడే అధికారాలు ఇజ్రేలీ విధానాలకుమంతనాలవల్ల ఇజ్రేల్ ప్రఖరికివిరుద్ధంకాని పక్షంలో నే అలాంటి మధ్యవర్తితో ఇజ్రేల్ సహకరించగలదని ఇజ్రేల్ విదేశాంగమంత్రి శ్రీ అబ్బాఎబన్ నేడు భద్రతా మండలి సమావేశంలో చెప్పారు.

ఆరబ్‌లతో నేరుగా చర్చలు జరిపాలన్న ఇజ్రేల్ కోరికను పునరుద్ఘాటిస్తూ, పొరుగు దేశాలలో జరిపే శాంతిసంప్రదింపుల్లో చెప్పడానికి ఇజ్రేల్‌పద్ద కొన్ని నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలున్నవని, యీ ప్రతిపాదనలు సంప్రతింపుల్లో పాలొనే అన్నిదేశాల గౌరవ ప్రయోజనాలకు అనుకూలమైనవని ఆయన తెలిపారు.

అయితే ఎదిరిపక్షం నేరుగా ప్రతిపాదించిన ఉద్దేశ్యాలను పరిశీలించడానికే తాము సిద్ధంగా వుండగలమని ఆయన పేర్కొన్నారు.

నేరుగా సంప్రదింపులు జరిపి, పరిష్కారం సాధించడం సాధ్యమైనాక అనివార్యమనికూడా ఇజ్రేల్ విశ్వసిస్తున్నదని ఆయన చెప్పారు.

శుక్రవారంనాడు ఈజిప్టు విదేశాంగ మంత్రి శ్రీ మహమూద్ రియాద్ చేసిన ప్రకటనకు వెంటనే జవాబివ్వడానికి మండలి నిరాకరించిన విషయం ప్రస్తావిస్తూ, సమాజ ఫ్రియాలో జరిగే చర్చవిషయంలో పాటించే నియమాలకు లోబడి భిన్నమైనదనీ, రష్యా ఈ చర్యకు కారణమనీ ఆయన విమర్శించారు.

ఇజ్రేలుకు వ్యతిరేకంగా చేయబడిన రెండు ముఖ్య పిటిషన్లు దీర్ఘ జాబితాను పేరుపుల పెడుతూ, విషయానికి సంబంధించిన చర్చల నుంచి, కార్యకలాపాలవరకు అవసరమైనవే అవి దిక్కుతోచ్చి, ఎత్తిచూపేయా విషయంలో భద్రతామండలి కృషి కాను కాను క్షీణించి పోతుందని ఆయన అన్నారు.

——:o:——

జైపూర్, నవంబరు 13: వ్యవసాయ గ్రామాలు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలూ, సమీపంలోనున్న కార్మికుల సమస్యలూ ప్రభుత్వం క్రమంతో పరిశీలించటం లేదని రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్‌జోషీ నేడు పేర్కొన్నారు.

7గురు మంత్రులకు
పి. సి. సి. సభ్యత్వం నిరాకరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13: రాష్ట్ర కాంగ్రెసులోని, అధికార, ప్రత్యర్థివర్గాల ప్రతినిధులు రూపొందించిన పి.సి.సి. సభ్యుల జాబితాపై ఇరువర్గాలు చాలవరకు సంతృప్తి చెందారు. అయితే ఈ జాబితాలో ముగ్గురు రాష్ట్రమంత్రులు, నలుగురు కేంద్ర మంత్రుల పేర్లు కనిపించుటలేదు. పాత ఇద్దరు రాష్ట్రమంత్రుల విషయంలో ముఖ్యమంత్రి తిరిగివచ్చిన అనంతరము నిర్ణయం తీసుకుంటారు.

ఈ జాబితాలో రాష్ట్రమంత్రులు శ్రీయుతులు ఎర్రగొల్ల రామస్వామి, టి. వి. రాఘవులు ఇద్దరూ లక్షింపబడ్డారు. కేంద్ర మంత్రులు శ్రీయుతులు బి.వి. మోర్జి, పి.వి. రావు, కె. వి. రఘువరరావు, యూనుస్ సలీంల పేర్లు లేవు. శ్రీయుతులు బి.వి. గురుమూర్తి, శ్రీ పి.వి. తారకరామతిక్కి పదవుల్లో విషయాన్ని తరువాత నిర్ణయం జరుగుతుంది.

ప్రదేశ్ కాంగ్రెసులోని 361 స్థానాలలో అధికారవర్గానికి 241, ప్రత్యర్థివర్గానికి 120 స్థానాలు లభించాయి. వీరిలో ప్రత్యర్థివర్గానికి ఈ క్రింది విధంగా ప్రాతినిధ్యం లభించింది:

శ్రీకాకుళం: 11, విశాఖపట్టం: 8, తూర్పు గోదావరి: 10, పశ్చిమగోదావరి: 8, కృష్ణా: 4, విజయవాడపట్టణం: 0, గుంటూరు: 5, నెల్లూరు: 7, చిత్తూరు: 5 కడప: 3, అనంతపూరు: 10, కర్నూలు: 7 మహబూబ్‌నగర్: 4, హైదరాబాద్‌నగర: 4, మెదక్: 3, నిజామాబాద్: 5, ఆదిలాబాద్: 3, వరంగల్: 2, కరీంనగర్: 10, ఖమ్మం: 5, నల్గొండ: 6.

కేంద్రంలో క్రీడల శాఖకు ఉపమంత్రి
ఆంధ్ర సభ్యుడు కృష్ణను నియమించే అవకాశం

న్యూఢిల్లీ, నవంబరు 13:

ఆంధ్రనుంచి లోకసభకు ఎన్నికైన క్రీడాకారుడు కూడా కేంద్రంలో ఉపమంత్రిగా నియమితులు కానున్నారు. ఆయన క్రీడలశాఖ నిర్వహిస్తారు.

క్రీడాకారుడిగా కులాలకు చెందిన వారు. క్రికెట్ ఆటలో నైపుణ్యంగలవారు.

ప్రస్తుతం పార్టీపరిశీలన లేని రాజ్యసభ మంత్రిగా వుంటున్న శ్రీ పద్మనాభరాయుడుగారి స్థానాన్ని ఆయన భర్తీ చేస్తారని తెలుస్తోంది.

ఇటీవలి కాలంలో ఆరోగ్య సమస్యలు యిబ్బందిపెడుతుండటం వల్ల శ్రీ పద్మనాభరాయుడు తన పదవికి రాజీనామా చేశారు. ఆయన క్రీడలశాఖ నిర్వహిస్తూ వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన ఇద్దరు సభ్యులలో ఒకరు మంత్రిగా నియమితులవుతారని ఆశించిన వర్గాలవారు చెప్పారు.

ఆ ఉపమంత్రి ప్రస్తుతం పార్లమెంటరీ వ్యవహారాలశాఖలో ఉపమంత్రిగా వున్న శ్రీ ముత్యాలరావు కావచ్చు.

గన్నవరం కుటుంబ నియంత్రణ శిబిరం
మొత్తం 1946 ట్యూబెక్టమీ చికిత్సలు

విజయవాడ, నవంబరు 14: గన్నవరం కుటుంబ నియంత్రణ కేంద్రంలో నిన్న 1046 ట్యూబెక్టమీ చికిత్సలు చేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్య డిప్యూటీ డైరెక్టర్ తెలియచేస్తున్నారు.

శిబిరం ప్రారంభించి నప్పటినుంచి యింతవరకు 1946 ట్యూబెక్టమీలు, 367 నాన్ స్టెరిలు చేశారు. ఈ శిబిరంలో కార్యక్రమం నవంబర్ 15వ తేదీలో సమాప్తమవుతుంది.

* * ఆకాశవాణి * *

తెలుగులో వార్తలు
ఉ॥7: మ॥ 1 50. సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1.30 సా॥ 6: రా॥9.

గురువారం నవంబర్ 16

హైదరాబాద్ –ఎ

(405.4 మీ)

ఉ:–6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 మాక్తి ముక్తావళి 6.50 వాద్యగోష్ఠి 7.30 సంస్కృత పాటం 7.45 సుగం సంగీత్ 8.30 విజయవాడవలె.

సు:–11.45 పాఠశాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 గ్రాంథిక 140 చిత్రసీమ 2.00 గానసుధ.

సా:–5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామోల్కీ 5.50 బాలవిహార్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 వ్యావసాయిక విషయాలు 7.15తంతి లేఖల సప్తాహము 7.30 క్రాంతివరం 7.45 రాగం, తానం, పల్లవి 8.40 లలిత సంగీతం 9.15 ఢిల్లీనుండి రిలే 10.00 గ్రాంథం 10.40 జనగణమన.

హైదరాబాద్ బి

(కడప:–333.3 మీ)
(విశాఖపట్నం:–322.6 మీ)

సా:–5.30 నుండి రా:–11.40 వరకు

(283 మీ)

సా:– 2.00 శంకరాభరణ బీజాపూర్‌క్ష 2.20 మరాటి గీతాలు 2.50 సుగం సంగీత్ రా:–8.00 సరోజాగక్‌డేవ్ ఉపదేశాలు 8.15 చిత్రపటానే 8.45 నారదాని 9.00 సుబద్ర సంగీత్ 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:–6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 మాక్తి ముక్తావళి 7.15 గ్రాంథం 7.30 సంస్కృత పాటము 7.45 సంగీత శిక్షణ 8.30 నాదస్వరం.

మ:–12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 నాదస్వరం.

సా:–5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామోల్కీ 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్యబృందము 6.30 సంగీతసీమ: 7.15 పిల్లలబాట 7.30 ప్రాంతీయం 7.45 రాగం తానం, పల్లవి 8.40 చిత్రదరంగిణి 9.15 ఢిల్లీనుండి రిలే 10.00 గ్రాంథం 10.35 జనగణమన.

మద్రాసు —ఎ

(416.7 మీ)

ఉ:–6.00 వందేమాతరం 7 30వాద్య సంగీతం 7.30 రాగం, తానం, పల్లవి 8.15 గ్రాంథం 9.15మీ 10.00 గ్రాంథం10.30 వీణ రాగీతం.

మ:–12.30 పాఠశాలలకు 1.00మీ 1.30 వాద్యగోష్ఠి 1.45 సుగంతానం

సా:–5.30 నెల్లిపై 5.45 రూపకం 6.15 వాణిజ్య వార్తలు 6.45 చిత్రగానం 8.00 గ్రాంథం 9.15 కొత్తపాటలు 9.30 వర్షబిన్ 12.00 జనగణమన.

For writing pleasure purchase quality pen
REGD. Unbreakable & Leak Proof
DOCTOR FOUNTAIN PEN
PEN YOU CAN PROUDLY GIVE OR OWN
MOTIRAM HARKRISHINLAL
Wholesale Dealers in Imported Pens
223, Cutlery Bazar, Bombay-3
PHONE: 323551

'పునా' డీజిల్ ఇంజిన్
6 H P 650 R M P
ఉత్పత్తిదారులు
శ్రీ తిరుమలై ఇంజనీరింగ్ కార్పొరేషన్,
191 శివాజీ ఇండస్ట్రియల్ నగర్,
కొల్హాపూర్, (మహారాష్ట్ర)
ఆంధ్రప్రదేశ్ డీలర్లు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెజిస్లేచర్

ఈ క్రింద తెలుపబడిన అధివేశనంలో వున్న, ప్రస్తుతం వాడకంలోని మరియు ఉపయోగంలోనికి రానటువంటి సమస్యలు: "ఉన్నదిఉన్నట్లే ఉన్నదిలోనే" అనే పద్ధతిలో విభజించి సీలువేసిన టెండర్లను, నిర్ణీత తేదీలలో యీ క్రింది సెంటరుకు: దరువుకు: మధ్యాహ్నమే 2 గంటలకు చేరునట్లు పంపగోరడమైనది. ఈ టెండర్లు అయా ఆయాసంస్థలకు ప్రత్యేకంగా తెలుపబడిన తేదీలలో మధ్యాహ్నము 3 గంటలకుల సమయములో హాజరై యున్న టెండరర్లు లేక వారి ప్రతినిధుల యెదుట తెరువబడును.

వరుస నెం.	సామగ్రి వివరములు	టెండరు స్పెసిఫికేషన్ నెం.	అమ్మకపున్ను + టెండరు ఫారం	టెండరు దాఖలుకు ఆఖరుతేది	టెండర్లు తెరువు తేది
1.	ఇనుము & ఉక్కు సామగ్రి	SFO – AIP రు. పై. ,, 5/67—68	5—15	4-12-67	5-12-67
2.	పైపులు & పైపు ఫిట్టింగులు	,, 6/67—68	5—15	do	do
3.	ఎలక్ట్రికల్ గూడ్సు కేబిల్సు & ఉపకరణములు	,, 7/67—68	5—15	do	do
4.	డ్రేనులు, సో

బెంగాల్, కేరళకు ధాన్యాల సరఫరాలో పక్షపాతం లేదు

లోక్‌సభలో అతివాద కమ్యూనిస్టు సభ్యుల ఆరోపణలకు శ్రీ జగ్‌జీవన్‌రాం సమాధానం

న్యూఢిల్లీ, నవంబరు 14:

కేరళ, పశ్చిమ బెంగాల్‌లలోని ఐక్యసంఘటన ప్రభుత్వాలను పడగొట్టడానికి ఆహారధాన్యాలను కేంద్రం "రాజకీయ సాధనం"గా ఉపయోగించుకొంటున్నదని నేడు లోక్‌సభలో ఆ రాష్ట్రాలకు చెందిన కమ్యూనిస్టు సభ్యులు ఆరోపణలు చేశారు.

ఈ ఆరోపణలను ఆహార, వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే త్రోసిపుచ్చారు.

ఆ రాష్ట్రాలకు పోలీసు ఇవ్వవలసిన మేరకు కేంద్రం ఆహార ధాన్యాలను సరఫరా చేయకపోవడానికి కారణం ఆ రాష్ట్ర ప్రభుత్వాలను ఇరకాటపు పరిస్థితిలో పెట్టడం, వాటిపై ప్రజలలో అసంతృప్తి కలిగించడం కాదా అని అతివాద కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ జ్యోతిర్మయీబసు ప్రశ్నించారు.

వీటిని కేవలం ఆరోపణలుగా నమోదు చేయడం మంత్రి శ్రీ షిండే త్రోసిపుచ్చారు. కేరళలో బియ్యం కొరతను తీర్చడానికి తగినంత గోధుమలు వున్నాయని శ్రీ జగ్‌జీవన్‌రాం పోలీసు ఇవ్వాలని.

ఎక్కువ బియ్యానికై మద్రాసు ప్రభుత్వాన్ని కేరళ కోరిందనీ, కాని బియ్యాన్ని కేరళకు సరఫరా చేయవద్దని మద్రాసుకు కేంద్రం తెలియజేసిందనీ శ్రీ గోపాలన్ ఆరోపించారు.

శ్రీ జగజీవన్‌రాం సమాధానమిస్తూ, కేంద్ర పద్దులో వచ్చే బియ్యం అన్నీ కేరళకు సరఫరా చేయడానికేనని చెప్పారు. రెండు రాష్ట్రాలమధ్య ఒప్పందాలు జరిగితే, కేంద్రానికి వచ్చే వాటా తగ్గిపోగలదని, అందువల్ల అలాంటి సంప్రదింపులకు కేంద్రాన్ని కూడా ఆహ్వానించాలని మాత్రమే కోరామనీ, అందువల్ల కేంద్రం వాటాకు లభించే ధాన్యాల వివరాలు తెలియగలదనీ కూడా చెప్పారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (ఇం) పశ్చిమ బెంగాల్‌కు ఇవ్వవలసిన మేరకు కేంద్రం ఆహార ధాన్యాలను సరఫరా చేయకపోవడానికి కారణం ఆ రాష్ట్ర ప్రభుత్వాలను ఇరకాటపు పరిస్థితిలో పెట్టడం, వాటిపై ప్రజలలో అసంతృప్తి కలిగించడం కాదా అని అతివాద కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ జ్యోతిర్మయీబసు ప్రశ్నించారు.

ఈ ఆరోపణలు అసత్యమనీ, ఆహార, వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే త్రోసిపుచ్చారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్షం వాకౌట్

సభాపతి చర్యకు నిరసనగా

భోపాల్, నవంబరు 14—గత సెప్టెంబర్ 27 వ తేదీన రత్లమ్‌లో జరిగిన అల్లర్ల గురించి మధ్య ప్రదేశ్ విధాన సభలో నేడు వాయిదా తీర్మానం ప్రవేశపెట్టడానికి సభాపతి శ్రీ కె. పి. పాండే అనుమతించనందుకు నిరసనగా అధికార పక్షమైన సంయుక్త దళ్‌లో సభ్యురాలైన పి. ఎస్. పి. సభ్యులు (ప్రతిపక్షమైన కాంగ్రెసు సభ్యులు సభనుంచి నిష్క్రమించారు.

రత్లమ్‌లో సంఘర్షణలు జరగడానికి జన సంఘం కారణమని చెప్పుచుండి పి. ఎస్. పి. కమ్యూనిస్టు సభ్యులు విమర్శించారు. ప్రధాన మంత్రి శ్రీ వి. కె. మిశ్రా (జన సంఘం) రాజీనామా చేయాలని కోరారు.

అసెంబ్లీ సమావేశం ఏర్పాటుకు విజ్ఞప్తి

(1-వ పేజీ తరువాయి)

పడబోతున్నదని శ్రీ సుధీంద్ర పేర్కొన్నారు.

బియ్యం నిమిత్తం ధరలు తీవ్రంగా పెరిగిన మొదటి రోజుల ప్రభుత్వం పెంచిన పన్నులు తగ్గించవలసి. బియ్యం కిలో 92 పైసల నుంచి 105 పైసలకు పెంచడం జరిగింది.

అలాగే ప్రతి నెయ్యి గ్యాలనుపై నుంచి నీటి ధర 41 పైసలనుంచి 70 పైసలకు పెరిగింది. బట్టలకు మొదటి రెండు కిలోమీటర్లకు ఏడు పైసలనుంచి పది పైసలకు పెరిగి, అదనపు ప్రతి రెండు కిలోమీటర్లకు ఏడున్నర పైసలనుంచి ఎనిమిది పైసలకు పెరిగింది.

తగ్గింపులవలన అక్కడక్కడ స్వల్ప రేటు దుర్భరతరంగానే వుండి మిగిలిన సందర్భాలలో నూటికి నూటపదిశాతం కూడా పెరిగింది. బట్టల ధరలు పెరుగుదలవలన రు. 15 లక్షలు నీటి ధర పెంపువలనవలన 50 లక్షలకు పైన అదనపు భారం పడుతుందని అంచనా.

ఈ ధరలను పెంచుతూ ఆయా శాఖలు చూపిన కారణాలు అర్థరహితమైనవనీ, ప్రతిపక్ష నాయకులు నోటి విలేకరుల సమావేశంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. వాహనపు పన్ను పెరిగినందువల్ల కలిగే నష్టాన్ని భర్తీ చేసుకోవడానికి బస్సుటాక్సు పెంచబూనడం గర్హనీయమని వారు చెప్పారు.

(మొదటి రెండు కిలోమీటర్లకు ఏడు పైసలనుంచి పది పైసలకు పెంచడానికి కారణం ప్రయాణికులకు తిరిగి ఇవ్వడానికి కండక్టర్లకు చిల్లర లభ్యం కాకపోవడమే కారణమని ఆల్. టి. సి. ఒక ప్రకటనలో తెలియజేసినట్టు.)

ఆహార శాఖ రాష్ట్రాలకు చేసిన విపరీత భారం తగ్గించి, ఆహార ధాన్యాలపై అనుమతులు ఇస్తూ రద్దుచేస్తే ఈ భారాన్ని తగ్గించవచ్చునని వారు వాదించారు.

ఈ ప్రకటన ప్రకటనపై శ్రీయుతులు

మిగతా 1 వ కాలంలో

పి. ఎల్ -480 నిధులు

ద్రవ్యోల్బణానికి కారణమా అన్న సమస్యపై ఢిల్లీ సదస్సులో భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, నవంబరు 13: పి. ఎల్. 480 నిధులు ద్రవ్యోల్బణ ప్రభావాన్ని కలిగి ఉన్నాయా లేదా అన్న సమస్య యింకా అపరిష్కృతంగానే ఉంది. భారత, అమెరికా అర్థిక నిపుణులు, ప్రభుత్వ పౌర ఆర్థిక నిపుణులు పాల్గొనగా రెండు రోజుల సదస్సులో అంతర్జాతీయ కుదింపుపై నిర్ణయం జరుగలేదు.

పి. ఎల్. 480 బడ్జెట్‌పై నిర్ణయం ఆలస్యమవుతూ ఉండటంవల్ల అంతర్జాతీయ ఉద్రిక్తత ఉంది. ఈ నిధులు, లేకపోతే పి. ఎల్. 480 దిగుమతుల ద్వారా బడ్జెట్ లోటు పరిమితం కావచ్చు అయినా.

పరిష్కరించవలసిన సమస్యల సరళను పరిశీలించడం చేయటం లక్ష్యంగల నిష్పక్షపాతమైన నిర్ణయాలకు రావలసిన అవసరం ఉందని అల్లాబాద్ పరిశోధనా కేంద్ర పరామర్శక డైరెక్టర్ ప్రొఫెసర్ పి. ఎల్. షెనాయ్ చెప్పారు.

పి. ఎల్ 480 ద్రవ్యం ద్రవ్యోల్బణాన్ని కలుగచేస్తుందనీ, భారత ఆర్థిక పరిస్థితి కించపరుస్తుందనీ ప్రొఫెసర్ షెనాయ్ వాదం.

లాభ నష్టాలను మాత్రమే చూడాలి అభిప్రాయం కలవాడని కాదని వివరించి తరువాత పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ ప్రొఫెసర్ షెనాయ్ చెప్పారు.

ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌సదస్సుకు మొన్న ప్రారంభోత్సవం చేశారు. ప్రొఫెసర్ షెనాయ్ ఆంధ్రాలోనే ఆయన పరిశీలించలేదు. రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎల్. కె. జా, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ లమరికా సహకారానికి సంబంధించిన డైరెక్టర్ శ్రీ బాన్‌లాయిన్‌లు సదస్సుకు హాజరయ్యారు.

పి. ఎల్. 480 ద్రవ్యంలో అమెరికా రాయబార కార్యాలయానికి లభ్యమయిన 20 శాతం ద్రవ్యోల్బణానికి దారి తీస్తుందన్న అంశంలో అంగీకారం ఉన్నట్లు ఒక దశలో గోచరించిందని ప్రొఫెసర్ షెనాయ్ అన్నారు.

ఎట్టి నిర్దిష్టమైన అభిప్రాయానికీ రాకుండా సదస్సు ముగిసిందని ఆయన చెప్పారు.

గవర్నర్ల నియామకం సమస్య

లోక్‌సభలో సభ్యుల ప్రస్తావన

న్యూఢిల్లీ, నవంబరు 14: గవర్నర్ల నియామకం రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలుపని అంశాలలోకూడా నేడు ప్రస్తావనకు వచ్చింది. తమకు ప్రతికూలంగా వ్యవహరించే వారిని తీర్మానాల నిమిత్తమే అనేకమంది మంత్రులు ప్రశ్నోత్తరాల సమయానంతరం ప్రశ్నించడానికి ఉద్యుక్తులయినారు.

ఉత్కంఠభరితమైన అంశం అనుకున్నప్పటికీ లేనందువల్ల సభలో వాటిని ప్రస్తావించడం వల్ల ప్రయోజనం లేదని సభాపతి శ్రీ సంజీవ రెడ్డి చెప్పారు.

రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించనివారిని గవర్నర్లుగా నియమించే పద్ధతిపై తమ వాయిదా తీర్మానానికి వోటేయ నున్నామని శ్రీ నాథ్‌పాయ్ చెప్పారు. గవర్నర్లపై సాధారణ తీర్మానాన్ని ఒకదానిని సభాపతి అనుమతించారని యిక చలపని శ్రీ మధులిమాయే అన్నారు.

పార్యాలో రాజకీయ పరిణామాలను పరిశీలించాల్సిన తీర్మానాన్ని చర్చకు తీసుకోవాలని శ్రీ రణదీప్‌సింగ్ సుర్జేవాలా కోరారు.

రెల్వే ప్రయాణికుల భోజన సౌకర్యం

దక్షిణ మధ్య రెల్వేలో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 11: ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్యరైల్వే గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లోను, కాజీపేట, విజయవాడ, బిట్రగుంట స్టేషనులలోను నవంబరు 9 వ తేదీనుండి స్టీలుహోల్డ్ బర్నీయిస్ ప్రవేశపెట్టుతున్నది.

పోర్టర్ కుండలలో పరిశుభ్రంగా కట్టబడి, రాగితో అట్టి వల్లేలలో అందించబడే యీ భోజన పొట్లాలలో దక్షిణ మధ్య రైల్వే సేవ చేస్తే, ప్రయాణం ప్రజలందరికీ అలవాట్లు, అభిరుచులకు తగిన రుచికరమైన వంటకాలుంటాయి. ఇందులో శాకాహార, మాంసాహార పొట్లాలు దొరుకుతాయి. పొట్లం ఒకటికి ప్రారంభమైన ధర రు. 1.40 అయ్యే యీ పొట్లాలు ఉదయం 11 గంటల నుండి, మధ్యాహ్నం 2 గంటలవరకు, రాత్రి 7 గంటలనుండి, తొమ్మిది గంటలవరకు లభ్యం అవుతాయి.

మందు తీసుకొనకముందు — 40 దినములు తీసుకొన్న తర్వాత

జీవన్‌టోన్

గవర్నమెంటు రిజిస్టర్డు నెం. 218726

Phone No. 440206

పత్రికలలో ప్రకటనలనేవి పొగడాలు చేసింది పరిణామాలు పొందని వారు అనేకులున్నారు. కాని జీవన్‌టోన్ కొనుక్కొని దానిని ఉపయోగించి ప్రయోజనం పొందండి. జీవన్ టోన్ కేవలం సహజసిద్ధ కొవ్వుమంచి తయారు చెయ్యబడినది. జంతువుల కొవ్వు చేరుటవల్లనే ఈ అనుకోనటువంటి బలిష్టతకు కారణమని కొందరు అనుకోవటం పొరపాటు.

జీవన్‌టోన్ గుణములు – ఎంతమంచి ఆహారం తిన్నా, ఎముకల పొగులవలె బలహీనంగా ఉండేవారు కొంతమంది ఉన్నారు. అట్టివారికి జీవన్‌టోన్ మంచి బలాన్ని, రాపును, బరువును ఇస్తుంది. ఆకలిలేనివారికి మంచి జీర్ణశక్తినిస్తుంది. ఇది బలహీనత, కాళ్లు చేతులు తేలిపోవుట, తల తిరుగుడు, రక్తహీనతలను పోగొట్టి పరిపూర్ణమైన దేహారోగ్యాన్ని, పుష్టిని ఇస్తుంది. శరీరం ఎదుపుచాటు పొందటానికి జీవన్‌టోన్‌తో టానిక్‌లు తీసుకొనండి. ఆరోగ్యవంతులకు కూడ జీవన్‌టోన్ మంచిది. జీవన్‌టోన్ తీసుకొన్నప్పుడు మీరు కొంత శరీర వ్యాయామం చెయ్యటం అవసరం. లేకపోతే మీ శరీరం అవసరంగా లావెక్కుతుంది. కావలసిన బరువు, బలిష్టత చేరిన వెంటనే జీవన్‌టోన్ సేవించుట విడవడం మంచిది. స్త్రీలు కాయులు జీవన్‌టోన్ తీసుకొనడం మంచిదికాదు. అట్టివారు జీవన్‌టోన్ తీసుకుంటే మేము బాధ్యులంకాము. స్త్రీలు బహిష్టుకాలంలో తీసుకొనకూడదు. ఇతర వివరాలు మందులో వుంటుతాయి.

వెల: 454 గ్రాములు రు. 10/– పోస్టు పార్సిలు అదనం.

స్కిన్ లీమ్స్: యవ్వన సౌందర్యం కలిగియుండటం వరప్రసాదం. స్కిన్‌లీమ్స్ మీ చర్మాన్ని, మొటిమలు, స్పాటకపు మచ్చలు, ఎర్రగా, కోతలు, శోథినుంచి కాపాడుతుంది. స్కిన్‌లీమ్స్ ముఖమందలి మట్టి తొలగించిన తరువాత వాడవలెను. మీరు ఏ స్నానంగాని, పౌడరును గాని వాడవచ్చును. స్కిన్‌లీమ్స్ ఒక కోర్సు రు. 12/–

JOTHI HOSPITAL,

Post Box No. 1413,
32, Venkatanarayana Road,
MADRAS-17.

స్థానిక డాక్టరు: డాక్టరు దామోదరం, M.A., L.A.D.S.

బంగాళాఖాతంలో అల్పపీడనం

(1-వ పేజీ తరువాయి)

ఉత్తర కోస్తా ప్రాంతాలలో ఈ నెల 16 వ తేదీ వరకు తేలికపాటి వర్షాలు కురుస్తాయి. ఆ తరువాత వర్షాలు తగ్గుతాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఈ ప్రాంతాలలో ఈ నెల 16 వ తేదీ వరకు తేలికపాటి వర్షాలు కురుస్తాయి. ఆ తరువాత వర్షాలు తగ్గుతాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.

రాయలసీమ, తెలంగాణా పి. సి. సి. సభ్యుల జాబితా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 14: నిన్న ప్రకటించిన పేర్లకుతోడు ప్రదేశ్‌కాంగ్రెసు సభ్యులుగా ఎన్నికలలో శ్రీయుతులు బి. రంగారావు, ఎమ్. రాజేశ్వరరెడ్డి, ఎమ్. పాపారావు, పి. రామచంద్రరావు గారల పేర్లను కూడా అలా కలించారు. అలా ఎన్నికలలోవున్నవారి పేర్లు శ్రీయుతులు కె. వి. నారాయణరెడ్డి, అమర్‌చంద్, నిన్న ప్రకటించిన పేర్లలో శ్రీ జె. పరసింహారావు శ్రీ రాజారెడ్డి పేర్లు ఇంకా స్థిరంకాలేదు.

చిత్తూరుజిల్లా (19 స్థానాలు)

అధికారవర్గం: శ్రీయుతులు డి. ఆంజనేయులు నాయుడు, కె. కృష్ణమూర్తి, ఎమ్. ఎస్. రత్నం ఇ. పి. గంగిరెడ్డి, మూతి రాధాకృష్ణయ్య, పెద్దిరెడ్డి చంగారెడ్డి, టి. సి. విశ్వనాథంనాయుడు, బి. వి. చంద్రశేఖరరెడ్డి, కె. పి. వెంకటరాజు, పి. ఎస్. గురవారెడి, విశ్వనాథంచెట్టి, ఈశ్వర నాక పటుగోపాలరెడి, చెంబు వెంకటకృష్ణారెడ్డి, డాక్టర్ సి. వి. ఎల్. నాయుడు.

ప్రత్యర్థి వర్గం:— శ్రీయుతులు ఎస్. పి. సంగ్రామరాయనాయుడు, అద్దూరి బలరామరెడ్డి, టి. ఎస్. విశ్వనాథరెడ్డి, వి. మునిరెడ్డి, పి. రామబ్రహ్మం.

విశాఖపట్నం జిల్లా (22 స్థానాలు)

అధికారవర్గం: శ్రీయుతులుభాట్టం శ్రీరామమూర్తి, కె. అప్పలనాయుడు, లక్కినన్నాయుడు ఆరాధ్యుల అప్పారావు, ఎమ్.ఆర్. పి. ఎస్.అప్పలనాయుడు, ఎమ్. వెంకటేశ్వర్లు, ఎస్. వి. సంగరాజు, పీసపాటి అప్పారావు, సెమ్మూరు అప్పలస్వామి, రాజాపాగిసీతారామరాజు, ఇలపకుర్తి సత్యనారాయణ, బి. కృష్ణంనాయుడు, ఎస్. అప్పలరాజు.

ప్రత్యర్థి వర్గం:—శ్రీయుతులు పి. విజయరాజు, రాజాపాగి సూర్యనారాయణరాజు, దుర్గమూతి సింహాద్రి, అప్పలనాయుడు, పంచర్ల సమర్థబాయి, అప్పసాని అప్పలదొర, మిన్నల సూర్యనారాయణమూర్తి.

శ్రీకాకుళం జిల్లా (24 స్థానాలు)

అధికారవర్గం: శ్రీయుతులు గొర్లె శ్రీరాములు నాయుడు, రెడ్డి లక్ష్మీనారాయణ, పప్పు సూర్యనారాయణ, పిన్నింటి వెంకటలక్ష్మారావు, పి. ఎస్. ఎస్. ఎస్. పట్నాయక్, పి. వీరన్నపాత్రుడు, పి. ఎస్. అప్పారావు (అలోకపురం పువ్వుల), పాలి రెడ్డి కృష్ణమూర్తినాయుడు, కెంబు లక్ష్మణ నాయుడు, పి. బోయిన్నలరావు, అల్లు ఎర్రన నాయుడు, పిడిగం దేవదాసమ్మనాయుడు, పిల్లి చంద్రబాబు.

ప్రత్యర్థివర్గం:—శ్రీయుతులు జి. రాజగోపాలరావు, పి. రామలింగనాయుడు, పి. జగన్నాథం, పాడంకి పాపయ్యదొరలు, ఇప్పిలి జోగారావు, పిల్లలీ సూర్యనారాయణ, ఎస్. పాత్రుడు, మిర్తులనీవాస్, లంకలపల్లి లక్ష్మణదాసు, అప్పనేని పాపారావు, అప్పనేని నిరంజనరావు.

అనంతపురం జిల్లా (18 స్థానాలు)

అధికారవర్గం: శ్రీయుతులు కొల్లాపురప్పారావు, పై. సి. తిమ్మారెడ్డి, టి. పి. సి. పాపన్న వెంకటరమణప్ప, పుల్లకుర్తి, పోయిన్ పి. పి. పుట్టపర్తి, పి. సి. చౌదరి.

ప్రత్యర్థి వర్గం:—శ్రీయుతులు తలమేల రామచంద్రరెడ్డి, పి. లక్ష్మణ్, పి. రంగారెడ్డి, ఎ. రామమోహనరెడ్డి, కె. రామచంద్రారెడ్డి, టి. సి. నాగిరెడ్డి, టి. రుక్మిణమ్మ, ఎస్. సి. నరసింహారెడ్డి, కె. లక్ష్మీరెడ్డి, సి. ఎ. వారయణరెడ్డి.

హైదరాబాద్ పట్నం (13 స్థానాలు)

అధికారవర్గం: శ్రీయుతులుఎమ్.ఆర్.శ్యామరావు, శ్రీమతి లోడామిస్త్రీ, ఎ. రాజలింగయ్య, శ్రీమతి యుదుపిల్, శ్రీమతి పరోజినీదేవి, రెడ్డి, ఎల్. నారాయణ, ఎస్. ఆర్. వెంకటేశం, జనారసిలాలీగుప్తా.

ప్రత్యర్థివర్గం:—శ్రీయుతులు కొత్తూరి సీతయ్యగుప్తా, బి. రామదేవ్, బి. మదేశ్వర్ నాయక్, (రెండు స్థానాలకు)

హైదరాబాద్ జిల్లా (9 స్థానాలు)

అధికారవర్గం: శ్రీయుతులుడాక్టర్ పుల్లా చెన్నారెడ్డి, మామిడి భోజారెడ్డి, ఎస్. చెన్నారెడ్డి, పంగం లక్ష్మీబాయి, పీరమల్లు, ప్రభాకరరెడ్డి, బుచ్చిరెడ్డి, జగన్మోహనరెడ్డి.

ప్రత్యర్థి వర్గం:—డాక్టర్ ఎమ్. ఎస్. లక్ష్మీనారాయణ.

మెదక్ జిల్లా 10 స్థానాలు)

అధికారవర్గం: శ్రీయుతులువిఠల్. రాజ, పి. రాజేశ్వరరావు, ఎమ్. రామచంద్రారెడ్డి, గీపన్న పేట్కులి, బి. బాగారెడ్డి, ఎమ్. రంగారెడ్డి, పి. జగపతిరావు.

ప్రత్యర్థి వర్గం:— శ్రీయుతులు పి. రామచంద్రారెడ్డి, పరోంపల్లి, జగన్నాథరావు.

నిజామాబాద్ జిల్లా (10 స్థానాలు)

అధికారవర్గం:— శ్రీయుతులు డాక్టర్ కె. పి. రెడ్డి, గోవిందరెడ్డి, ఎమ్. గౌడ్, లక్ష్మణ్‌గౌడ్ కె. ఆర్. రాజారెడ్డి,

ప్రత్యర్థివర్గం:—శ్రీయుతులు జి. రాజారామ్, అప్పిమార్, జంగాగౌడ్, పి. నరసింహారావు, పోచేశ్వరరావు.

నల్గొండ జిల్లా (16 స్థానాలు)

అధికారవర్గం:శ్రీయుతులు కొండలక్ష్మారెడ్డి, కాంచనపల్లి వెంకటరామారావు, పి. రామకృష్ణారెడ్డి, పి. పాపి, అంబరీషరావు, పి. తిరుమలరావు.

ప్రత్యర్థివర్గం:—శ్రీయుతులు పి. పుచ్చల్లపల్లిరెడ్డి, పి. ఎస్. రెడ్డి, పి. కొమరయ్య, కె. పుచ్చలపల్లిరెడ్డి, ధర్మారెడ్డి, ఎల్లారెడ్డి గోవర్ధనరెడ్డి, బి. వెంకటనరసింహం, పి. గోపాలరెడ్డి.

మహబూబ్‌నగర్ జిల్లా (16 స్థానాలు)

అధికారవర్గం: శ్రీయుతులు సిద్దిరెడ్డి, అయ్యలరెడ్డి, కె. జగన్నాథరెడ్డి, కె. రామచంద్రారెడ్డి, ఎమ్. రాఘవేందర్‌రెడ్డి, కైపాలరెడ్డి, దామోదరరెడ్డి, కె. కృష్ణారావు, కె. నర్సారెడ్డి, జి. గోవిందరెడ్డి, రామచంద్రరావు కల్లూరి, పి. హనుమంతరావు.

ప్రత్యర్థివర్గం:—శ్రీయుతులు కె. జగన్నాథేశ్వరరావు, పీర్ అహమ్మద్ అలీఖాన్, శ్రీమతి జయలక్ష్మి దేవి, శ్రీమతి శాంతాబాయి.

నాకేంకావాలో నాకు తెలుసునని ఒప్పుకుంటారా?

కమ్మని పొగాకు రుచి, పరిమళము మంచి పొగాకు

"రుచి సంవత్సర తయ్యని సౌరభము అవే నా సిగరెట్టుకు కావలసినవి. వీటినే ఇస్తుంది. విల్స్ ప్లెయిన్ అసలైన ప్లెయిన్ సిగరెట్టని వేరే చెప్పక్కర్లేదు. వాడండి. ఆ రుచి ఆ సుమధుర పరిమళం ఎక్కడికి పోతాయి."

విల్స్ ప్లెయిన్

మంచి ప్లెయిన్ సిగరెట్





30 పైసలకు 10

ఆరబ్-ఇజ్రేల్ వివాదానికి భారత్-పాక్ సమస్యతో పోలిక

మండలిలో ఇజ్రేల్ విదేశాంగ మంత్రి వాదం : భారత్ ప్రతినిధి తిరస్కృతి

క్యూబ్యనమిలి, నవంబర్ 14: ఇజ్రేల్ విదేశాంగమంత్రి శ్రీ అబ్బాఎబన్ నిన్న భద్రతా మండలిలో మాట్లాడుతూ అరబ్ ఇజ్రేలి వివాదం, భారత్—పాకిస్తాన్ వివాదాల మధ్య పోలిక తీసుకురావడానికి ప్రయత్నించారు కాని భారత్ దీనిని గట్టిగా తిరస్కరించింది.

క్యూబ్యనమిలిలో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి మాట్లాడుతూ ఇజ్రేల్ విదేశాంగమంత్రి తమ వివాదాల స్వరూపం, చరిత్రను నిన్నరించారని విమర్శించారు. ఈ వివాదాలను ఒకదానికొకటి పోల్చవలసిందిగా శ్రీ ఎబన్ పట్టుబడితే, యుద్ధవిరమణకు, లోగడ వున్న స్థానాలకు వేసలు ఉపసంహరించాలన్న కోర్కెకు ముడిపెట్టాలని 1965 భద్రతా మండలిలో అది పట్టుపట్టిన షరతుగా తాను గుర్తు చేయగోరుతున్నానని శ్రీ పార్థసారథి అన్నారు.

శ్రీ ఎబన్ తమ ప్రసంగంలో, వివాదానికి సంబంధించిన ఏ ఒక పక్షానికి ఆమోదప్రదం కాని పరిష్కారాన్ని భద్రతామండలి విధించాలనీ, ప్రతుక్ష సంప్రతింపులద్వారా పరిష్కారానికి పదిరిపెట్టాలని భద్రతామండలిలో 1957 లో శ్రీ కృష్ణ మీనన్, 1964 లో శ్రీ చాగ్లా చేసిన ప్రసంగాలను ప్రస్తావించారు.

భారత్, పాలి, పైజీరియా దేశాలు తమ ముసాయిదా తీర్మానం రూపొందించడానికి అరిసిన ఫస్ట్‌గేష్ సంప్రదింపులలో ఇజ్రేల్‌ను నిన్నరించినట్లు ఇజ్రేలి విదేశాంగ మంత్రి చేసిన ఆరోపణను శ్రీ పార్థసారథి తిరస్కరించారు. సంప్రదింపులలో తాము ఉదారపక్షాలను కూడా పూర్తిగా సంప్రదించడం జరిగిందని గత సమావేశంనాడు మండలిలో పైజీరియా ప్రతినిధి చేసిన ప్రసంగాన్ని అయన ప్రస్తావించారు.

వివాదానికి గురి అయిన పక్షాలే శాంతియుతంగా వివాదాలు పరిష్కరించుకోవాలన్న తమ వాదానికి భారత్ కట్టుబడి వుందని, ఇది అరబ్—ఇజ్రేల్ వివాదానికి కూడా వర్తిస్తుందని భారత ప్రతినిధి అన్నారు. తాను సమర్పించిన ముసాయిదా తీర్మానంలో పశ్చిమ రాజ్య సమితి ప్రతినిధి, వివాదాల పరిష్కారానికి అయా పక్షాలతు సహాయపడగలరని మాత్రమే సూచించారని అన్నారు.

ఇజ్రేల్‌ను సంప్రదింపులకుండా మూడు రాజ్యాల ముసాయిదా రూపొందించబడిందని ఇజ్రేల్ విదేశాంగమంత్రి చేసిన ఆరోపణను గురించి ప్రస్తావిస్తూ శ్రీ పార్థసారథి ఇలా అన్నారు: "మూడు రాజ్యాలు తమ ముసాయిదాను రూపొందించేటప్పుడు ప్రత్యేక అత్యవసర సమావేశంలో ఐరాస చర్చలు ప్రారంభమైనట్టి ఇజ్రేల్ సహకారంతో తీర్మానాలు పరిశీలించడమేగాకుండా భద్రతామండలి శాశ్వత, శాశ్వతేతర సభ్యుల చర్చలన్నింటిని పరిశీలించాము. వివిధ పక్షాలను సంప్రదించి

(మిగతా 5 వ పేజీలో)

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామసంవత్సరం. కార్తీకమాసం. శుక్లపక్షం : 1967 సం. నవంబరు 15 బుధవారం. బుధ : చతుర్దశి : పూర్తి. అష్టమి : రా. 11.5, వర్జ్యం : సా. 6.33 నుండి 8.21 వరకు.

1967 సం. నవంబరు 16 గురువారం : సుక్ల : చతుర్దశి : ప. 7.49, పౌర్ణమి : రా. 2.8, వర్జ్యం : ప. 9.54 నుండి 11.42 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరమర యుత్పీయము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్లవనామసంవత్సరం. కార్తీకమాసం. చతుర్దశి : బుధవారం

బెంగాల్ వ్యవహారం

—:o:—

పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన మంత్రులు మాట్లాడుతూ వున్న ధోరణిలో వారి బలహీనత వ్యక్తం అవుతున్నట్లుగా వారి బలం వ్యక్తం కావడంలేదు. నిజంగా వారికి శాసనసభలో తగినంత బలమే ఉంటే, సమ్మెలు, రక్తంచిందడం, సర్వ స్థంభనం మొదలైన మాటలను ప్రయోగించి "విప్లవాన్ని" తెస్తేస్తూ ఉన్న పద్ధతిలో గందరగోళం చెందవలసిన అవసరం కూడా కనిపించదు.

రాష్ట్ర గవర్నరు ఐక్యసంఘటన మంత్రివర్గం వారిని శాసనసభను సమావేశపరచి బలాబలాలు తేల్చుకోవలసిందని కోరారు. శాసనసభ ఎప్పుడు సమావేశం కావలసిందీ వారినే నిర్ణయించుకోవలసిందిగా కూడా కోరారు. వారు డిసెంబరు 18 అందుకు ముహూర్తంగా నిర్ణయించుకున్నారు. అది ఆశ్చర్యంగా శాసనసభను సమావేశపరుస్తూ ఉండటంగా ఇతరులకు తోస్తే, అది ఆ ఇతరుల తప్పు కాదు. తాము చేసిన నిర్ణయం ఇతరులకు కూడా సమంజసంగా ఉన్నట్లు కనిపించ చేయలేక పోవడం అనే దోషం ఇప్పుడు ఐక్య సంఘటన మంత్రిమండలియందే ఉంది. ఇప్పుడు గవర్నరు ఆ సమావేశాన్ని ఈ మాసాంతరంలోగా జరిపిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రి శ్రీ ముఖర్జీకి సూచించినట్లు తెలియవస్తున్నది. ముఖ్యమంత్రి సమాధానం చెప్పవలసింది ఆ సూచనకు మాత్రమే. తిక్కిన ప్రసంగం ఏమి చేసినా అది అప్రస్తుత ప్రసంగమే గాని, వ్యవహార దక్షతి మాత్రం కాజాలదు.

బెంగాల్‌లో ఐక్య సంఘటన ఈ అవస్థలో పడిందంటే, అందుకు శ్రీ ముఖర్జీ ప్రభృతులు తమ్ము తాము నిందించుకోవలసి ఉన్నది కాని, కాంగ్రెసును, కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర గవర్నరును విమర్శించి లాభంలేదు. డా॥ పి. సి. ఘోష్ ప్రభృతులు ఇప్పుడు మొదట ఐక్యసంఘటనలో చేరారు. వారు ఆ సంఘటన నుంచి ఇప్పుడు బయటికి వచ్చారు. ఒకప్పుడు ముఖ్యమంత్రి ముఖర్జీ కూడా ఆ ఐక్యసంఘటనలోంచి బయట పడాలని ప్రయత్నించడమేగాక, ఆ ఐక్యసంఘటనలోని ఒకానొక పార్టీపై తీవ్రమైన ఆరోపణలు కూడా చేసి ఉన్నారు. ఇప్పుడు అదంతా అది విస్తరించి ఉండవచ్చు. కాని బెంగాల్ ప్రజలు, చేశ ప్రజలు అప్పుడు ఆయన చేసినన్ని ఆ ఆరోపణలను విస్తరించడం కష్టమైన విషయం. అవి అంతా తీసంగా ఉన్నాయి.

ఇప్పుడు చెప్పవచ్చిన విషయం ఇది. డా॥ ఘోష్‌ను గాని, ఐక్యసంఘటన నుంచి విడివచ్చినవారిని గాని కిట్టుకోనిలాగే పెట్టుకోవడం ఈ సంఘటన నాయకులకు చేతకాలేదు. ఆ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెసు కుట్ర అని, కేంద్ర ప్రమేయం అని అన్న మాటలు మాట్లాడంవల్ల ప్రయోజనం ఏమి ఉంది? కాంగ్రెసుపార్టీ బలహీనతలకు ఐక్యసంఘటనలు, తెదితిరపార్టీలు ఉపయోగించుకున్నట్లే, ఈ ఐక్య సంఘటనలోని బలహీనతలను కాంగ్రెసువినియోగించుకొంటున్నదే అనుకోందాము! అది తప్పా? అది పాపమా? నిజానికి బెంగాల్‌లో కాంగ్రెసు పార్టీ అటువంటి పనికి ఇంతవరకు ఒడిగట్టలేదు. ఈ సంవత్సరంలో అక్టోబరు, అంతకు ముందు నడిచిన చరిత్రను ఇప్పుడు ఉదహరించవచ్చు. ఆ చరిత్రలో శ్రీ అజయ్ ముఖర్జీపాత్ర తిక్కువగా లేదు.

అందుచేతనే రాజకీయాలలో ఎగుళ్లు దిగుళ్లు వచ్చినప్పుడు కంగారు పడటం, కంగారుపడి రక్తపాతాల దాకా పోవడం పరిపక్వ మనస్కతకు చిహ్నం అని ఎవ్వరూ అనరు. కమ్యూనిస్టులు ఉన్నారంటే, ఆ భాష వారికి వెన్నతో పెట్టిన విద్యగా అబ్బి ఉంటుంది. ఇంకో భాష వారికి అంతుపట్టదు. వారి మాటలు వింటుంటే ఐక్య సంఘటన తాము కోరుకొంటున్న పద్ధతిలో ఉంటూ ఉండి, స్థిరంగా అధికారంలో ఉండటమే ప్రజాస్వామ్యం అన్న ధోరణి ఎదో వారిలో ఉన్నట్లు వ్యక్తం అవుతున్నది కాని ప్రజాస్వామ్యంలో ఓడలు బళ్ళు, బళ్ళు ఓడలు కావడం ఉంటుంది. అందుకు కాంగ్రెసే ఉదాహరణం. అది సమస్తంపిద జరగవచ్చు. ఏక దేశంగా జరగవచ్చు. అదిఅంతా ప్రజలమీద ఆధారపడివుంటుంది అందువల్లనే కిమ్యూనిస్టులు ప్రజాస్వామ్యాన్ని గురించి చెబుతుంటే నవ్వు వస్తుంది; ఆశ్చర్యం వేస్తుంది.

పశ్చిమ బెంగాల్‌లో క్రితం ఎన్నికలలో 14పార్టీలు కలిస్తేనే గాని కాంగ్రెసును ఏమీ చెయ్యలేకపోయినాయి. అప్పుడుగూడా కాంగ్రెసు ఆ రాష్ట్రంలో 41 శాతం ఓట్లను సంపాయించింది. ఈ ఐక్య సంఘటనలో ఏ ఒక్క పార్టీకి విడివిడిగా అన్ని ఓట్లు రాలేదు. ఇప్పుడు ఆ సంఘటన పట్టి అతుకుల బొంత అని తేలిపోయింది. నక్సల్ బరి ఉదంతం మొదలుగా నడిచిన ఉదంతాలను బట్టి ఈ సంఘటన లక్షణము, పద్ధతి గూడా తేలిపోయి ఉన్నాయి. ఇప్పుడు ఆ సంఘటనను సమర్థించుకొని లాభం లేదు ఆ సంఘటనలో ఏకవాక్యత అన్నది ఉంటే అసలు ఇబ్బందులు తిరిగి దాటు, సంఘటనలు జరిగి ఉండేవి కావు. అన్ని లోపాలతో ఈ సంఘటన కాంగ్రెసును నిమర్శించడం చిత్రంగా కనిపిస్తుంది.

ఇప్పుడు కాంగ్రెసు యోక్క మంచి చెడ్డలతో సంబంధం లేదు. ఐక్య సంఘటన గనుక తోస్తుంది.

పశ్చిమ బెంగాల్‌లో పరిపాలన లోనికి వచ్చిన అంతరం ప్రజలకు ఏమి సాధించి పెట్టింది? అదే ప్రధానం. ఆ రాష్ట్రంలో ఐక్య సంఘటన అధికారంలోనికి వచ్చిన తర్వాతి ఆహార సమస్య తీవ్రమైంది. పరిశ్రమలు దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితి ఇప్పుడు సర్దుబాటు అవుతున్నట్లు శ్రీ అజయ్ ముఖర్జీ చెబుతున్నారు. నిజమే కావచ్చు. శాసన సభ ముందు నిరాలస్యంగా నిలబడి, బలాబలాలు తేల్చుకొని పరిస్థితి ఒకదం చేసుకోవడానికి బదులు డిసెంబరు 18 దాకా ఆగండి అండంలో అర్థం లేదు. ప్రజలంతా ఐక్య సంఘటన వైపుకే ఉంటే శాసనసభలో బలాబలాలను ఏ క్షణంలో పడితే ఆ క్షణంలోనే తేల్చుకోవచ్చు. డిసెంబరు 18 లోగా అయితే భాన్యసేకరణ మొదలైనవి చెడిపోతాయి అనే వాదంలో పస కన్పించదు. అదే విధంగా బెదిరింపుల పద్ధతిలో పస లేదు. ఎరికదా ప్రజాస్వామ్యధర్మ వాసన కూడా లేదు. అటువంటి పద్ధతి కొందరికి ఆనందసంధాయకంగా ఉండవచ్చేమో గాని, దేశానికి మాత్రం పనుగ్గా ఉన్నట్లు తోస్తుంది.

బ్యాంకుల వ్యవస్థలో మార్పు

వెంటనే అమలుకువస్తాయి

బొంబాయి, నవంబరు 13: భారత్ బ్యాంకుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎం. డి. థాకర్స్, బ్యాంకులపై సామాజిక అదుపునకు ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ఈ మధ్యన ప్రకటించిన పిర్పాట్లను అమలు పరచాలని అన్ని బ్యాంకుల వారిని కోరారు.

ఈ సంఘానికి చెందిన బ్యాంకుల అధ్యక్షుల, ప్రధాన కార్యనిర్వహణాధ్యక్షుల సమావేశం నేడిచ్చట జరిగింది. శ్రీ థాకర్స్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, తన వాయిదా స్థానం వెళ్లిన బ్యాంకుల ప్రతినిధివర్గం ఉప ప్రధానితో జరిపిన సమాలోచనలు వివరించారు.

ఉపప్రధాని చేసిన ప్రకటనలోని ప్రధానాంశాలు (1) పూర్తి కాలాన్ని నిర్వహించే డైరెక్టర్లు బోర్డులలో వ్యవసాయం, చిన్న—సూక్ష్మ రకం పారిశ్రామికులు, సహకార సంఘాలకు నిపుణులకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం.

నేటి సమావేశం చర్చల వివరాలను తమ తమ బ్యాంకుల డైరెక్టర్లబోర్డుకు వివరించడానికి అందరూ అంగీకరించినట్లు నేటి చర్చల అనంతరం ఒక పత్రికా ప్రకటన జరిగింది. ఇప్పుడు వివిధ బ్యాంకులు ఈ సూచనలను అమలు జరిపే వివరాలను రిజర్వు బ్యాంకికి తెలియజేయగలవని తెలుస్తున్నది.

ప్రభుత్వ ఉత్తరువులకు ఎదురుచూడకుండా తన సూచనలను అమలు జరపాలని శ్రీ మొరార్జీదేశాయ్ నవంబరు 9 న తనను కలుసుకున్న బ్యాంకుల ప్రతినిధివర్గానికి సూచించారట. (యు. ఎన్. .)

—:o:—

లలిత కళల కాలేజీ విద్యార్థుల సమ్మె

సాంకేతికవిద్యా డైరెక్టరేట్ ముందు ప్రదర్శనలు

హైదరాబాదు, నవంబరు 13 : ప్రభుత్వ లలితకళలు, వాస్తుశాస్త్ర కళాశాల విద్యార్థులు నేడిక్కడ సాంకేతిక విద్యా డైరెక్టరు కార్యాలయం ముందు, అందరూ విద్యార్థులకు గ్రేడు మార్కులు కలపాలని, తమ కళాశాలను ఉస్మానియా యూనివర్సిటికి అనుబంధం చేయాలని కోరుతూ ప్రదర్శనలు జరిపారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్, నాగార్జునసాగర్ ఇంజినీరింగ్ కాలేజి, బి. టి. ఐ, విద్యార్థులు లలిత కళాశాల విద్యార్థులకు పట్ల సానుభూతిగా జరగతలుకు నేడు రైలురోకోజరగనున్నది.

50 శాతం పైగా మార్కులు వచ్చిన విద్యార్థులకే గ్రేడు మార్కులు కలిపారని విద్యార్థులు తమ అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇటీవలి పరీక్షలలో సిలబసుకు సంబంధించి ప్రశ్నలకు సమాధానాలు వ్రాసిన వారికి పూర్తిగా మార్కులు ఇవ్వాలని కూడా వారు పట్టుబట్టారు.

సాంకేతిక విద్యా డైరెక్టరుకు ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులతో ఈ సంగతి అనుబంధంచేసేవిషయంగుర్తిస్తున్నామని డైరెక్టరు హామీ యిచ్చారని ఒక విద్యార్థి పేర్కొన్నారు.

మిగతా రెండు అంశాలపై అంగీకారం కుదరలేదు. సమ్మె నిరవధికంగా కొనసాగుతుంది.

హింసాపథంలో పయనం:

పోలీసు బలం వ్యవహారం

దేశంలో అనేక మంది ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వ్యవహరిస్తున్నారు. ఇంగ్లీషు పలుకుబడిలో చెప్పాలంటే శాసనాన్ని ఎవరి చేతులోకి వారు తీసుకుంటున్నారు. దానిలో శాంతిభద్రతలకు భంగంవాటిల్లుతున్నది. అది పాలనయొక్క లక్షణానికి, శాసనాన్ని అమలు జరిపే అధికార వర్గాల కార్యకారక శక్తి తగ్గుతూవున్న పద్ధతికి గురుత్వగా, ఒక విధమైన ఆపలేనంగా ఏర్పడు తున్నది. ఈ రెండు లక్షణాలను లేక పద్ధతులనుగురించి పట్టించుకోవలసిందే. కాని ఈ రెండింటి మొదటివాని కన్న రెండవది ముఖ్యంగా పట్టించుకోవలసిన విషయం.

ఈ ప్రాధమ్య తలను ఇట్లా నిర్ణయించడానికి రెండు కారణాలు వున్నాయి. అసలు ఇటువంటి అరాచక లక్షణాలకు ఆస్కారం సామాజికము, ఆర్థికమను అనునవి విషయంలో వుంది. ఆ ఆర్థిక, సామాజిక పరిస్థితులలో జాడ్యంయొక్కలాంగా ఇవి— ఈ అరాచకలక్షణాలు ఉద్భవిస్తున్నా యన్నమాట. మరి ఈ పరిస్థితిని అదుపులోనికి తెచ్చేయాలన్నా నిరోధించాలన్నా ఆ పరిస్థితిని దానిదారిని దానిని వదిలివేయడం ఎల్లప్పుడూ కుదరదు. పశ్చిమబెంగాల్‌లో గూడా ఇటువంటి స్వాస్థ్యలోపం— అద్భుత ఇప్పటి తీవ్రతరానికి యరిగాయాలకు కొంతవరకు ముందుగా వచ్చింది. అతివాద కమ్యూనిస్టులు గూడా ఆ రకమైన ఆలోచనకురావడం గమనించ దగిన విషయం.

ఇది ఒకవిషయం., ఇక రెండోవిషయం ఏమిటంటే, ఇప్పుడు వ్యవధి విషయంగూడా చూసుకోవాలి— అన్నది. ఆర్థిక, సామాజిక రంగాలలో పరిస్థితులు వున్నాయంటే, అవి జటిలంగా వుంటాయి. అప్పుడు ఏరకమైన పురోగతి కన్పించినా అది కాలంమీదగాని జరిగే పనికాదు. అందుకు కొంతకాలం పడుతుంది. తళోగా సామాజిక వ్యవస్థ ఒడుదుడుకులకు లోనవకుండా వుండాలంటే శాంతి భద్రతలకు సంబంధించిన శాసనాన్ని సమర్థంగా అమలు పరచవలసి వుంటుంది. అందుకోసమే ఇందుకు సంబంధించిశాసనాన్ని అమలు పరిచే పోలీసు బలం యొక్క శక్తి సామర్థ్యాలను, దక్షతను గురించి పరిశీలన చేయవలసి వుంటుంది. ప్రస్తుతం భుక్తమానమవుతున్న ప్రమాదకరమైన లక్షణాలను అరికట్టాలంటే ఇదే మార్గం.

దేశంలో రాజకీయ వాతావరణం సంగతి చూస్తే అందులో నిలకడ కన్పించడంలేదు. ఈ కారణం ఒక్కదాని చేతనే పోలీసులను రాజకీయాలకు దూరంగా, ఆరాజకీయులలో ఏమారక్రమం సంపర్కంలేని పద్ధతిలో వుంచవలసివుంది. జరిగిన ఇరవై యేళ్లగా గత పరిపాలన పాగించిన సందర్భంలో కాంగ్రెస్ వారు ఈ వ్యవహారంలో ఆదర్శ వంతంగా వ్యవహరించారని చెప్పడానికి ఎక్కడా ఆస్కారం వున్నదు. ఎన్నికలకు ముందు ప్రతి ఒక్క రాష్ట్రంలోను పెద్ద ఎత్తున ట్రాన్స్‌ఫరులు జరుగుతూ వుండటము, పోట్లపు పోటీ చేసుకోవడంలో చేయరాని నిర్బంధాలు మాట విసగల పోలీసు ఉద్యోగస్థులను పిలిస్తే పలికే విధంగా ఈ ట్రాన్స్‌ఫర్లు జరుగుతూ ఉండటమూ పరిపాటి అయి పోయింది. శ్రీ డి. పి. మిశ్రా తనలోలాలు నిలిపివేసిన సమయంలో ఏనియోజక వర్గంలో ఏ అభ్యర్థికి కాంగ్రెస్ టిక్కట్లు ఇవ్వవచ్చు— మొదలైన విషయాలను పోలీసు గూడచారి నివేదికల మీద ఆధారపడి నిర్ణయిస్తూ వుండేవారని చెబుతారు. ఇట్లా పోలీసు గూడచారి వ్యవస్థను వాడటం అన్నది ఒక్క కాందరి ముఖ్యమంత్రులు వ్రాసికేవలి, కేంద్రంలో గూడా తరకమైన వాడకం జరగని విషయం కాదని అనేవారూ వున్నారు. త్రిందటి సారి రాష్ట్రపతిఎన్నికలు జరిగినప్పుడు ఎవరు ఎటు ఓటు చేస్తారో తెలియడానికి ఒక గూడచారి విభాగం విడిగా కూడా ఆరాలుతీస్తూ ప్రచారంలో వుంది ఇక్కడ చదవాలిలో వుంది. అలాగే తరకథ ఎంత వరకు నిజమో తేల్చి చెప్పే అధికారాలు ఏవీ లేవుకాని, అసలు ఇటువంటి కథ ఒకటి ప్రచారంలో వున్నదంటే పోలీసులకు— అధికారులలోవున్న పక్షానికి అంతటి సాన్నిహిత్యాన్ని కూర్చి చెప్పుకునే ఒక రకమైన భావన ప్రజల మనస్సులో ఎంత నిండి పోయిందో వ్యక్తం అవుతుంది.

ఇప్పుడు కాంగ్రెస్ పక్షేతరాలైన ప్రభుత్వాలయితాడకనిసం అరకం ప్రభుత్వాలలోకాన్నా—కాంగ్రెస్ పక్షతులను చేట్టడం మొదలు పెడుతున్న దరణులు గోచరం అవుతున్నాయి. ఇటీలి ఒక రాష్ట్రం—ఒక జిల్లాలో నివారణ పైన మతకలహాలు కొనసాగినప్పుడు అప్పుడు పోలీసు సూపరింటెండెంటును సస్పెండ్ చేసింది. కార్య నిర్వాహకులైన ఆఫీసర్లు తమ క్రిందవున్న ప్రాంతంలో మతకలహం అంటూ జరిగితే వహించ వలసి వున్నబాధ్యత తమ గూర్చి హెచ్చరించడానికి ఇది ఉద్దేశ్యం అయితే, అందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించ వలసిందే., కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తూ గూడాలుపుంటే ఆలోచనలు వున్నాయి. ఇప్పుడు ఇట్టి ఈ ఉదంతంలో ఆ ఉద్దేశాలు ఉన్నమైనవి కావని పరిస్థితులవలన నూతన అవుతున్నది. ఆ ప్రాంతం నుంచి వస్తూవున్న వార్తలను బట్టి చూస్తే, ఆఫీసరు అప్పుట అధికారంలో వున్న పార్టీలలో ఒకానొక పార్టీ యొక్క తాబేదార్లను అల్లర్లు రెచ్చగొట్టేందుకుగాను అరెస్టులో పెట్టినట్లు తెలుస్తూ వుంది.

మరికొన్ని హద్దుమీరిన వార్తలుగూడా విడివడ్డాయి. కొన్ని కొన్ని "గూపుల వారు పార్టీలు కాదేయినా— పోలీసు బలంలో రహస్య ప్రవేశానికి ప్రయత్నం చేస్తూవున్నట్లు వీరివల్ల తెలుస్తున్నది. ఇటువంటి వ్యవహారాన్ని గురించిన అందళు కొత్తదికాదు. గత ఏప్రిల్‌లో ఢిల్లీలో పోలీసుల సమ్మె జరిగినప్పుడు అందుకు రాజకీయమైన ప్రేరణ ఏమో వున్నదని చాలా మంది భావించి వున్నారు. అప్పుడు అటువంటి "రహస్య ప్రవేశ ఆలోచనలు గల వర్గాలు అధికారంలోనికి వచ్చి వున్నాయి. గనుక, ఆ వర్గాల ఆశలు నిరాశరుగున్నవా అన్న ఆందోళన వున్నదుద్భవం చెందుతున్నది.

ఇది ప్రమాద భూయిష్ఠమైన కాలకలాపం., దానిని, ఇటువంటి కార్యకలాపాలను అరికట్టేటందుకు స్పష్టమైన శాసనాలు వున్నాయి. ఢిల్లీలో పోలీసు ఆందోళన అనంతరం తరం ఇంకో శాసనాన్ని గూడా ఇందుకు సంబంధించి చేశారు. అయితే ఈరకమైన దార్యరకాపాలకు మూలం., ప్రభుత్వంలో పోలీసులు సమస్యలు వున్నాయంటే వానిని గురించి పరిశీలన ఎప్పుడో జరగవలసి వున్నది. ఇంగ్లీషు పోలీసులు ఇప్పుడు జంకారు అస్పష్టతలో వున్నారు. పోలీసులు గనుక ఇటువంటి జంకు ఏర్పడి వుంటే, ఆ పోలీసుబలం తన కార్యభారాన్ని నిర్వహించడం అస్పష్ట కష్టము, ఒకోసారి అసాధ్యం అవుతుంది. దేశీయాంగశాఖ వారు పోలీసుశాఖ సమస్యలు గురించి ఒక నివేదికను తయారు చేయించారు. అది గూఢచారివిభాగం మాజీ డైరెక్టరు శ్రీ బి. ఎన్. మలిక్ ఆధ్వర్యంలో తయారైంది. ఆ నివేదికలో చెప్పబడివున్న దానిని బట్టి అల్పప్రయోగం చేయడంలో సంకోచాలు ఇంకా జనం రెచ్చిపోవుందని, ఆ తర్వాత ఉద్యోగ జీవితాన్ని అదుపులోనికి ఏనుకు రావడం కష్టమైన పరిస్థితి మరీ రెడ్డేస్థితి ఏర్పడగలదని విదితం అవుతున్నది.

జంకుతో వ్యవహరించడంలో రెండు దుష్ఫలితాలు సిద్ధం అవుతున్నాయి. వానిలోఒకటి ఇది. ముందు సంకోచం సంకోచంగా వ్యవహరిస్తే చివరికి పరిస్థితి చేయిదాటిపోయి నప్పుడు కాల్పులకు దిగవలసికలవస్తున్నది. ఏసంవత్సరానికి ఆసంవత్సరం శతాబ్దాలకు దిగజారిన సందర్భాలు అధికం అవుతూపుండటానికి ఇదే కారణం ఏమో అనిపిస్తుంది. 1964లో 12 సార్లు కాల్పులు జరిగాయి. 1965 లో 33 సార్లు 1966 లో 43

ఇక రెండోవిషయం శాంతిభద్రతల రక్షణలో పోలీ అధికారులకు సైన్యం సహాయాన్ని ఎక్కువసార్లు కోరవలసివస్తూవుంది. ఇటువంటి అంతరంగ కలహాలలో సైన్యం కల్పించడం కుంటూ వుండటం అన్నది సైన్యానికి పంచి వాకిలిడం ఒక్కటే కాక, ఇంకోబలంవచ్చి తాను చేసే పనిని చేయుటంఅన్నదృష్టితో పోలీసు బలం ప్రతిష్ఠకు కూడా అధికృత చేకూరడం లేదు. సరిహద్దు సంరక్షక బలాలువున్నయంటే వానిని తెచ్చి అంతరంగిక విధులను నిర్వహించడంకోసం వినియోగించడం అస్పష్టం సందర్భంలో, ఈ బలాన్ని గూడా సైన్యం స్థాయిలోవేయించి వ్యవహరించవలసి వుంటుంది. ఏ రాష్ట్రంలోశాంతి భద్రతల సంరక్షణలో ఆ రాష్ట్రం పోలీసులు చాలా సందర్భాలలో వారికి అండగా అదనపు బలాన్ని కేంద్రరిజర్వుపోలీసుబలం నుంచి గాని, లేక ఇతర రాష్ట్రాల రిజర్వు పోలీసుల బలాలలోంచిగాని సమకూర్చడం ఎల్లగా వుండాలి.

* * *

పోలీసుల సమస్యలు వున్నాయంటే వానిని గురించి పరిశీలన ఎప్పుడో 1902 లో జరిగివుంది. తిరిగి అటువంటి పరిశీలన జరగవలసిన అవసరాలు కన్పిస్తూవుంది. దేశం జీవితంలో పోలీసు బలం నిర్వహించవలసిన కార్యభారం ఏమిటి అన్న విషయాన్ని ఇటువంటి పరిశీలనవల్ల స్పష్టంగా తెల్పుకొనవలసివుంది. ఇప్పుడు పోలీసులు బహు రకాల విధులను, కార్యభారాలను నిర్వహించవలసి వస్తున్నారు. ఈ పోలీసు దళానికి సంబంధించిన వేరు వేరు వ్యవస్థలను విస్తరిస్తూవేస్తున్న పద్ధతినిచూస్తే ఇది ఇట్లా అని వ్యక్తం అవుతుంది. సైన్యం సరిహద్దు సంరక్షక దళాన్ని గూర్చి చెప్పడం జరిగింది. సరిహద్దుల్లో పని చేస్తూవున్న పారా—మిలటరీ బలాలలో ఇది ఒకటి మాత్రమే, ఇంకోటి గూడా ఇటువంటి బలంవుంది. దాన్ని భారత్— టిబెట్టు సరిహద్దు పోలీసుబలం అంటున్నారు.

కేంద్ర రిజర్వు పోలీసు బలం వున్నదంటే, ఈ బలం తాలూకు విధులు, ధర్మాలు సరిహద్దు సంరక్షక బలాల విధులను, ధర్మాలను పోలివుంటాయి. ఇది ఇంకో మిలటరీ బలం. ఇవి గాక రిజర్వు బెటాలియనులు వున్నాయి. ఇవి రాష్ట్రాలలో వుంటాయి. ఆ రాష్ట్రాలు ఈ రిజర్వును కేంద్రం అడిగినప్పుడు బట్టి వినియోగం చేస్తూవుంటాయి. ఇది గాక ఆ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలోపాయుధ కాన్‌స్టేబ్యులర్‌లని గూడా వున్నాయి. రైల్వే లవారు వున్నారంటే, వారికి వేరే పోలీసు బలం వుంది. ఇప్పుడు సరిహద్దులకు సంబంధించి గూడా రక్షక బలాన్ని పిర్పాటు చేయాలన్న విషయం ఆలోచనలలో నలుగుతోంది.

ఇన్నిరకాల రక్షకబల బలాలు వుండటం అవసరమా? వాంఛనీయమా? ప్రజాస్వామ్యంలో ఇన్ని రకాల పారా— మిలటరీ బలాలు వుండటం, ఆ ప్రజాస్వామానికి క్షేమాన్ని చేకూర్చే విషయమేనా అన్న విషయాన్ని గూడా ఇప్పుడు ఆలోచించవలసి వుంది. పోలీసుబలం వ్యవహారాలను పరిశీలించే సంఘాన్నిచేస్తే, ఆ సంఘం ఈ అన్ని విషయాలను గురించి ఆలోచించవలసి వుంటుంది. ఈ వివిధ దళాల బలాల నిర్మాణాన్ని గురించి, ఈ నిర్మాణం ఏ విధంగా సాగితే అల్ప సంఖ్యాకుల దృష్ట్యా సంతృప్తి కలుగుతుందో— దానిని గురించి కూడా పరిశీలన చేయవలసివుంటుంది. జాతీయ సమీకరణ మండలివారు రిక్రూటులమెంట్ల విషయంలో ఒక్క ఎక్కువని సూచన చేశారు. అల్ప సంఖ్యాకులకు ఈ రిక్రూటుమెంట్లలో "వెయిటేజ్" ఇవ్వాలన్నారు. అట్లా చేస్తే వారిలో ఒక రకమైన క్షేమం సంధానం కల్పుతుందని ఆ మండలివారు అభిప్రాయపడ్డారు. ఇట్లా సంబంధించి జరగవలసిన చాలావుంది. ఈ పద్ధతిలో ఉన్నదంటే ఎంతో పురాతనమైన దేశంలోని ఒక రెండు రాష్ట్రాలు మత సంబంధమైన విప్లవ శక్తుల పరిరక్షించే బదులు దూరేందుకు ఇతర రాష్ట్రాలు బలగాలను ఇవ్వలేక పోయినట్లు అనిపిస్తుంది. ఇప్పుడు ఆ పాయింటు వాడకంలో ఈ లోపానికి కారణం ఏమిటి అంటారు? పట్టి పీడించారతనం తప్ప మరో కారణం కన్పించదు. ఒక్క భాష్పవాయువుప్రయోగం వున్నదంటే, దాని బారిదు తుపాకీలుండటంలేదు ఎక్కువగావుంటుంది. ఆ భాష్పవాయువును ఉత్పత్తిచేయడానికి కావలసిన సరుకులు అందుచేత దాని విడివడ్డ్రవ్యం అధికంగా కావలసివుంటుంది.

ఈ అన్ని విషయాలను పరిశీలన చేసి దుక్క ఇప్పుడు సమగ్రమైన కమిషన్‌ను వేయడం విధ్యం కాకపోతే, పోలీసు గూడచారి విభాగంయొక్క సైన్యాన్ని గురించిమాత్రం పరిశీలన జరిపించవలసివుంది. ఈ విషయంలో అవసరం ఏకార్యక్రమాన్నా చేపట్టిరాదు దాంతో పెద్ద ఎత్తున మత కలహాలు జరిగిన సందర్భంలో ఈ అల్లర్లకు సంబంధించిన సమస్యలు పరిశీలించి, ఇటువంటి సంఘటనలనేకాక, వారి అల్లర్లకు సంబంధించిన కలహాలకు వీరు పరిశీలన చేయవలసివుంటుంది. ఈ విషయంలో అవసరమైన కాలుష్యాలు వీరు పరిశీలించి అవసరమైన కలహాలకు వీరు పరిశీలనకు తగిన ఏర్పాట్లు అవలే లేదు సమర్థ కలహాలు వీరు పరిశీలించి అవసరమైన సందర్భాలలో ఇవి ఇవ్వడం జరుగుతుంది. కాన ప్రభుత్వం వారు ఈ మార్గాలను పరిశీలించాలని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ శాఖలలోని ఒక శాఖ రెగ్యులేటరీ అధికారములు తమ పత్రములు చేయడం ఎప్పుడు ఏమి నిమిత్తము ఒక వ్యక్తిని నియమించవలెను.

2. అన్ని కాలువలకు ఒకే పరిమాణం అయితే కాలువల్లకింద సాగులోనున్న భూమి దామాషా ప్రకారము నీరు ప్రవహించేలా అవకాశమైన పద్ధతులలో ఒకే వైపు లూపుతున్న నీరు సర్దుచేయాలన అవకాశమైన కాలువలను నిర్మించవలెను.

3. "కత్తెర" గోడపీఠగా అనుసరించడం అన్నది అసమ ప్రాణ లక్షణ దృష్ట్యా తగిన ఏర్పాటుచేయవలెను.

కోగంటి వెంకటేశ్వరరావు
(ఉపాధ్యక్షుడు—కృష్ణా జిల్లా పత్రికా విలేకరుల సంఘం)

శ్రీ దిలీప్ ముఖర్జీ

కాకపోయినా, ప్రభుత్వానికి సమ్మతమైన స్థానంలో వున్నప్పుడు వానిని అరికట్టడానికి అయిన శాసనాలను అమలు పరిచేది ఎవరు? ఇందుకు అఖిలపక్ష సమిష్టి అభిప్రాయాన్ని సాధించి, ఆ అభిప్రాయాన్ని బట్టి నిర్ణయాలను చేయడం ఒక్కటే మార్గం. ప్రజాభిప్రాయం గనుక వివేకంతో మాట్లాడితే కాగల విధంగా రూపొందించి జరిపితే అప్పుడు ఈరకమైన సమిష్టిఅభిప్రాయాన్ని సాధించవచ్చు. అందుకు అవకాశం ఇంకావుంది.

పోలీసుబలంలో రాజకీయవర్గాలు ప్రవేశించే పద్ధతులలో ఇంకో పద్ధతివుంది., అది పోలీసు మనుష్యులను కొత్త రిక్రూట్మెంట్ అబలలోనికి ఎక్కించడం., అదృష్టవశాత్తు మన పోలీసు బలంలో అధికులు యువతరానికి చెందిన వాళ్లేవున్నారు. ఇటీవలి కాలంలో ఈ బలం యొక్క విస్తరణ ఇందుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. అందువల్ల ఇప్పటి "రహస్య దూబారా" అట్టే పుండదు. పోలీసు 1.5 శాతం చొప్పున పుంటుందంటాయి వారు. ఇందుమూలంగా పోలీసు మనుష్యులను ముఖ్యులను చెప్పుకోదగిన ఈబలంలోనికి ఎక్కించడానికి అట్టే అవకాశాలు లేవు.

రాజకీయవేత్తలకు పోలీసులను దూరంగా వుంచేస్తూ చేయడంవల్ల ఇంకోలాభంకూడా వుంది. ఇది గూడా ముఖ్యమైన్దే. రాజకీయంగా తప్పులుచేసి, అందువల్ల నైతిక దౌర్బల్యం వెడి, అందువల్ల శక్తిసామర్థ్యం కుంటుపడితే, అందుకు పోలీసులబాధ్యులను చేయడం ఇప్పుడు తరచు జరుగుతూ వుంది. తప్పు చేసేవాళ్ల విషయం కక్షసంగా వున్నా, లేక ఆ తప్పుచేసే వాళ్లరుచినో పోలీసులు చేయడానికి నిరాకరించినా, అందుకు పోలీసులను మెచ్చుకునేదు కన్పించడంలేదు. పోలీసులు వివక్షణ లేకుండా నిరంకుశంగా బల ప్రయోగానికి దిగినప్పుడు వారిని వారి ఆటకు పడలాన్న అర్థం కాదు ఇంత ఉద్దేశ్యం అవుతున్నది., దాని ఉచితజ్ఞతతో వ్యవహరించడం అవసరం అని మాత్రం చెప్పబడుతున్నది.

ఎక్కడ ఎప్పుడు పోలీసు కాల్పులు జరిపినా, ఆ కాల్పులను గురించి విచారణ జరుపడం అన్నది పోలీసు మామూలుగా ప్రకారం విధిగా జరగవలసిన ఏని. ఇదివరో "రాటీలు" విషయం అనుకోకుండా, నిపుణుల స్థాయిలో వివరణలు జరిగి నిర్ధారణలు చేయబడితే, నిరంకుశతత్వాన్ని అరికట్టేందుకు తగిన పిల్లేగాక, ముందు ముందు అల్లర్లుజరిగితే, అప్పుడు స

సైనికులకు 'ఏపిల్స్' శిక్ష

బాన్, నవంబరు 13 : పశ్చిమ జర్మనీలో సైనికులకు వారానికో కిలోగ్రాము ఆపిల్స్ పండ్లు తినాలని ఆదేశాలందాయి. వారికి యిచ్చే రేషనులో ఏపిల్స్‌ను విధిగా చేర్చారు.

పశ్చిమ జర్మనీ వ్యవసాయ మంత్రి యోహాన్ గ్రాకటన చేస్తూ యిందుకు పలే కారణం ఉన్నదన్నారు.

ఈ ఏడాది పశ్చిమ జర్మనీలో ఏపిల్స్ విపరీతంగా పండిపోయాయి. 20 లక్షల టన్నుల ఏపిల్స్ వెల్లబడి కావాలి అంటే అందుకు యిది కూడా ఒక మార్గమేనని ఆయన అన్నారు.

గుంటూరు బాలానంద సంఘం ఆధ్వర్యాన ఏర్పాటైన బాలలచిత్రకళ పోటీలో పాల్గొన్న బాలబాలికలు

బాలల పట్ల నెహ్రూ అనురాగం

రాష్ట్రపతి అభిభాషణ

న్యూఢిల్లీ, నవంబరు 13 : మన పిల్లల ఆరోగ్యానందాలకన్నా శ్రీ నెహ్రూకు ప్రియతమమైనది మరొకటి లేదని, రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడు పేర్కొన్నారు.

బాలల దినోత్సవ సందర్భంగా ఆయన ఒక సందేశమిస్తూ, నెహ్రూ జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా జరపడం చాలా సంతోషకరమైన విషయమని పిల్లలపట్ల ఆయనకున్న ప్రేమాభిమానాలు మరెవరికీ లేవని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

ఆయనను స్మరించి, ఆయన ఆశయాలు పరిపుష్టిచేయడానికిపు సరంకితమవుదాం అని కూడాఆయన ఆసందేశంలో పేర్కొన్నారు.

ఆర్.ఎం.ఎస్ 'వై' డివిజన్ కార్యకలాపాలు

తంతి తపాలా శాఖ వారోత్సవంలో వివరణ

విజయవాడ, నవంబరు 13 : 1968 మార్చికల్లా విజయవాడ రైల్వేస్టేషనులో ఆర్. ఎం. ఎస్.కు 3లక్షల రూపాయల వ్యయంతో భవనం ఏర్పడగలదని ఆర్. ఎం. ఎస్. 'వై' డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ ఎం. రత్నస్వామి యీ రోజు ఆంధ్రపత్రిక ప్రతినిధికి తెలియజేశారు. ఇప్పుడున్న భవనాన్ని పూర్తిగా పడగొట్టి దాని స్థానంలో రెండంతస్తుల మాతనభవనం తయారు కాగలదని అప్పుడే కొంత నిర్మాణం జరుగుతుందని ఆయన వివరించారు.

తంతి తపాలాశాఖ వారోత్సవ సందర్భంలో యీ రోజు విజయవాడ రైల్వే ఆర్. ఎం. ఎస్. అధికారులు పురప్రముఖులను, పత్రికా ప్రతినిధులను ఆహ్వానించి ఆర్. ఎం. ఎస్. పని నిర్వహింపబడుతోంది వివరించారు.

శిక్షణలు కాకరపర్తి భవనారాయణ, మాజేటి రామమోహనరావు, చింతా పర్వేరావు, చల్లగల్లి రంగారావు మొదలగువారు యీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'వై' డివిజన్ సీనియర్ సూపరింటెండెంటు శ్రీ ఎం.రత్నస్వామి స్వాగత మిచ్చారు.

ఈ 'వై' డివిజన్ కార్యకలాపాలను వివరిస్తూ యీ డివిజనులో 878మంది ఉద్యోగులున్నారని, 9 సార్టింగు కేంద్రాలు, రైళ్లలో పని 4 సార్టింగు దళాలు పని చేస్తున్నాయని తెలియ జేశారు. ప్రతిరోజు యీ డివిజనులో 10 వేల మెయిల్ బాగులు, 4,15,000 ఉత్తరాలు, 18 వేల రిజిస్టరు ఉత్తరాలు, 3000 రిజిస్టరు పార్సిళ్లు, 17 వేల మని ఆర్డర్లు బట్వాడా అవుతాయని వివరించారు. తూర్పువగానికి దక్షిణ విజయవాడనుండి నుంచి నరకు,ఉత్తరాన విజయవాడనుండి పార్టా పరకు విజయవాడ నుంచి దరు, విజయవాడ నుంచి గుంటూరు ప్రదేశాలు ఉన్నాయని వివరించారు.

ఈ డివిజనులోని సార్టింగు కేంద్రంలో విజయవాడ కేంద్రము చాలా పెద్దదని, 2000 మెయిలు బాగులు, 1 లక్ష 90 వేల ఉత్తరాలు,7500 రిజిస్టరుఉత్తరాలు,2000 రిజిస్టరు పార్సిళ్లు, 5700 మనిఆర్డర్లు బట్వాడా అవుతాయని వివరం చేశారు.

ఇంత కార్యకలాపం జరుగుతున్న విజయవాడ ఆర్. ఎం. ఎస్. యింతకాలంగా విశాలమైన భవనంలేక యిరుకుగా యిబ్బందులు లోనయి వ్యవహరిస్తోందని, రెండు సంవత్సరాల క్రితమే పూర్తి కావాల్సిన భవనం యిప్పుడింకా ప్రారంభదశలోనే ఉన్నదని వివరం చేశారు.

ప్రకృతి వైపరీత్యాల బాధల నివారణకు సహాయ కమిటీ

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఏర్పాటు చేసుకోవాలని శ్రీ వి. బి. రాజు సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 14 :

రాష్ట్రంలో అప్పుడప్పుడు సంభవించే ప్రకృతి వైపరీత్యాల వలన ప్రజలకు కలిగే బాధల నివారణకు, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి అనుబంధంగా, ఒక సహాయ కమిటీని ఏర్పాటు చేయాలని, రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నిన్న ప్రదేశ్ కాంగ్రెసు సమావేశంలో మాట్లాడుతూ సూచించారు.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల పి. సి. సి. సభ్యులు ఆయా ప్రాంతాల్లో అనావృష్టి గురించి, దాదాపు క్షామ పరిస్థితుల గురించి మాట్లాడిన సందర్భంగా శ్రీ రాజు పై విధంగా పేర్కొన్నారు.

కొన్ని జిల్లాల్లో కొన్నికొన్ని ప్రాంతాల్లో వర్షాలు లేకపోవటం, పంటలకు అందుచే నష్టం కల్గటం ప్రభుత్వానికి తెలుసునని, అనంతపురం, చిత్తూరు జిల్లాలలోనే ఆయా జిల్లాలలో పరిస్థితులు పరిశీలించటకు ప్రభుత్వం ఒక కమిటీని పంపిందనీ, ఆయా ప్రాంతాల్లో పర్యటించి, కమిటీ తిరిగి రావటం కూడా అయిందనీ, కమిటీ నివేదిక రాగానే వర్షాలు గైకొనగలమని శ్రీ రాజు వివరించారు.

సహాయ చర్యలకోసం ప్రభుత్వంపై ఆధారపడేకంటే ప్రదేశ్ కాంగ్రెసు సంఘం వ్యవస్థాత్మకంగా ఒక సహాయకమిటీని తన తరపున కార్యకలాపాలు సాగించటానికి ఏర్పరచుకొనవచ్చునని, ఆ జాబితా అవసరం అయినవి విధులు. కూడా చేకరించగలదని రెవిన్యూ మంత్రి పేర్కొన్నారు.

శ్రీయుతులు సాగి సత్యనారాయణరాజు, చౌదరి కృష్ణంరాజు, పాపిరెడ్డి, హనుమంతరావు, రంగదాసు, శ్రీమతి కమల ప్రభృతులు వివిధ జిల్లాలలో పర్యటించి వర్షాలు లేకపోవటం, పంటలు పాడవటం గురించి, క్లుప్తంగా సభలో తెలియచేశారు.

అధిక పరిశ్రమచే అలసినవారు, వ్యాధులవల్లగాని మరి యే యితర కారణమువల్ల నీరసించినను వేసుకొనదగినది

ఆల్ఫాబెక్స్

బలము, ఆరోగ్యమునకు అవసరమైన టానిక్

ALFABEX ALFALFA TONIC WITH VITAMIN B COMPLEX

స్త్రీలు, పురుషులు, పిల్లలును అన్ని సమయము అందరును వాడదగినది. అజీర్తి, ఆకలిలేమి, కంటెను మంచి పనిచేయగల మంచి టానిక్.

ఇహోల్ ఫార్మస్యూటికల్స్ కంపెనీ, మంత్రాలయం

కింగ్ బస్ యూనిట్స్, స్టీల్ పిన్స్, హబ్ బోల్టులు మొదలైనవి.

SRMT AUTO PARTS

అత్యుత్తమము, బలమైనవి అత్యుత్తమమైనవి.

తయారీదారులు: శ్రీరామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ప్రయివేట్ లిమిటెడ్, పోస్ట్ బాక్స్ నం.42, కాకినాడ-1

అసెంబ్లీ సమావేశాన్ని వెంటనే జరిపే వీలులేదు

అజయ్‌ముఖర్జీ పకటన : మంత్రివర్గాన్ని రద్దుచేసే అధికారం గవర్నర్‌కు లేదని వాదం

న్యూఢిల్లీ, నవంబరు 13 : పశ్చిమ బెంగాల్ రాష్ట్ర శాసనసభను కొన్ని వర్గాలు కోరుతున్నట్లుగా వెంటనే సమావేశపరిస్తే, ధాన్య సేకరణ పథకం పూర్తిగా దెబ్బతిన గలదని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

బెనీ ఉత్పత్తుల క్రింద తమ పంటలో కొంత భాగాన్ని ప్రభుత్వానికి ఇవ్వాలని అదే కోస్తూ సమారు ఎనిమిది లక్షల మంది రైతులకు జారీ చేయడానికి శిక్షణ పొందిన ఉద్యోగులు రూపొందిస్తున్నారనీ, ఈ పోటీలు వెలలోలలోగా జారీ కాకపోతే వాటికి న్యాయశాస్త్ర సంబంధమైన విలువ ఉండదనీ అందువల్ల సేకరణ పథకం పూర్తిగా విఫలం కాగలదనీ ఆయన అన్నారు. శాసన సభను త్వరలో సమావేశ పరిస్తే, ప్రస్తుత ప్రభుత్వ భవిష్యత్తు అనిశ్చిత స్థితి భావన కారణంగా, పరిపాలన యంత్రాంగం దెబ్బతింటుందనీ, భవిష్యత్తులో ధాన్య సేకరణ విధానమే దెబ్బతినగలదనీ అన్నారు. ఈ అమరన సమయంలో అనిశ్చితస్థితి ఏర్పడితే, ధాన్య సేకరణ ఏర్పాట్లు కూడా దెబ్బతినడం తప్పదన్నారు.

అందువల్లనే శాసన సభను డిశంబరు 18న సమావేశ పరచాలని తమ మంత్రివర్గం నిశ్చయించిందన్నారు. ఆ వేళకు పోటీలన్నీ జారీచేయడం, ధాన్యసేకరణ యంత్రాంగం [illegible] చేర్చటం [illegible] కాగల [illegible] పేర్కొన్నారు.

పశ్చిమబంగాల్ రాష్ట్రంలోని జక్కీ సంఘటన మంత్రిత్వశాఖను పడగొట్టడానికి ప్రస్తుతం సాగుతున్న ఉద్యమానికి పెద్ద బోలేదార్ల మద్దతు సమీకరణ విధానాన్ని విస్తృతి చేయాలనుకునే వారి మద్దతు ఉన్నదని తాము భావిస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ ముఖర్జీ, రాష్ట్ర సీటీపారుదల శాఖ మంత్రి శ్రీ బిశ్వనాథ్ ముఖర్జీ చెప్పారు.

మొత్తం పది లక్షల టన్నుల బియ్యాన్ని—రెవి ద్వారా కైతులు నుంచి 8 లక్షలటన్నులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు బహిరంగ మార్కెట్‌లో కొనగోలు ద్వారా 2లక్షలటన్నులు సేకరించదలిచారు.

అసెంబ్లీ సమావేశం : గవర్నర్ అధికారాలు

శాసన సభను సమావేశ పరచే విషయంపై తాము న్యాయశాస్త్ర నిపుణుల అభిప్రాయాన్ని తెలిసికొన్నామనీ, ఈ విషయంపై మంత్రివర్గ నిర్ణయాన్ని త్రోసి రాజనే అధికారం రాజ్యాంగ ప్రకారం గవర్నర్‌కు లేదని న్యాయశాస్త్ర నిపుణులు తెలిపారనీ మంత్రులు చెప్పారు.

మంత్రివర్గాన్ని రద్దు చేయడంపై గవర్నర్‌కు గల అధికారాన్ని గురించి కూడా న్యాయశాస్త్రవేత్తల అభిప్రాయాన్ని తెలిసికొన్నామన్నారు. గవర్నర్‌కు అలాంటి అధికారం లేదనీ, శాసన సభలో వోటింగు ద్వారా మాత్రమే ఏ మంత్రివర్గమైనా పతనం కాగలదనీ రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ తెలిపారని చెప్పారు.

శాసనసభ సమావేశం జరిగితే తప్ప, ఒక సంఘటన బలం ఎంతో ఖచ్చితంగా చెప్పలేమన్నారు. డాక్టర్ పి. సి. ఘోష్‌తో పాటు సంఘటన నుంచి విడిపోయిన 17 మంది శాసన సభ్యులలోను కొందరు యిటీవల తమ నిర్ణయాన్ని మార్చుకుంటూ ప్రకటనలు చేశారని తెలిపారు.

మధ్యంతరం ఎన్నికలు

డిశంబరు 18న జరిగే శాసన సభ సమావేశాలలో మంత్రివర్గం విజయం పొందినప్పటికీ త్వరలో మధ్యంతరం ఎన్నికలు జరపాలని అది భావించవచ్చునని అయితే యీ విషయంలో ఇంత వరకు ఖరారు నిర్ణయం జరగలేదనీ నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ బిశ్వనాథ్ ముఖర్జీ చెప్పారు. మధ్యంతరం ఎన్నికల వల్ల పీడీ ఒక వర్గానికి ఖచ్చితమైన మెజారిటీ లభించవచ్చునన్నారు.

కలత్తాకు ధర్మవీరరాక

పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీర నేటి రాత్రి ఢిల్లీ నుంచి కలకత్తాకు తిరిగి వచ్చారు.

ఇజ్రేల్ వాదం భారత్ తిరస్కృతి

(1 వ పేజీ తరువాయి)

తించిన మండలికి చెందినఆరుగురు శాశ్వతేతర సభ్యులచేత ఈ ముసాయిదా రూపొందించబడింది. నవంబర్ 9 వ తేదిన ఈ ముసాయిదా రూపొందించేటప్పుడు వివాదంతో సంబంధం కల పక్షాలు మండలిలోని ఇతర సభ్యుల అభిప్రాయాలను కూడా మేము దృష్టిలో పెట్టుకొన్నాము.

మూడు రాజ్యాల ముసాయిదా తీర్మానం సంప్రతింపులు జరపాలన్న ఇజ్రేల్ వైఖరికి భంగకరంగా వున్నదని శ్రీ ఎబన్ చేసిన ఆరోపణను గురించి భారతప్రతినిధి ప్రస్తావిస్తూ శాంతియుత పరిష్కార విధానానికి నాందిగా తమ తీర్మానం ప్రయోజనాన్ని సాధించే కృషిని సమన్వయం చేసేందుకు ఆయా పక్షాలతో సమితి ప్రతినిధి సంప్రతింపులు జరపడానికి తగిన ప్రాతిపదికను సూత్రాలను నిర్దేశించడానికి తమ ముసాయిదా తీర్మానం ప్రయత్నించినదని అన్నారు. వివాదాల పరిష్కారానికి ఆయా పక్షాలకు ఆమోదయోగ్యమైన శాంతియుత పద్ధతులనింటిని అవలంబించాలని ఈ తీర్మానం సూచించినదని ప్రత్యేక పరిష్కార మార్గాన్ని ఏదీ సూచించలేదని ఆయన చెప్పారు.

ఆ విధంగా శాంతియుత పరిష్కారానికి ఏ పద్ధతులనైనా ఎన్నుకునే అవకాశం ఆయా పక్షాలకు ఇవ్వబడిందని, తమ ప్రతినిధి వర్గం వైఖరి ఇదేనని లోగడ కూడా భద్రతా మండలి ముందుకు వచ్చిన అనుభవాలే ఇలా అన్నింటలోను తమకు ఇది పద్ధతి అవలంబించామని, భవిష్యత్తులోకూడా అవలంబిస్తామని ఆయన చెప్పారు.

ఇజ్రేల్—అరబ్ వివాదాన్ని భారత—పాకిస్తాన్ పరిస్థితితో పోల్చడానికి ఎబన్ చేసిన ప్రయత్నాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ ఇలా అన్నారు: "ఇజ్రేల్ ప్రతినిధులు భారత—పాకిస్తాన్ సంబంధాలలో మా ప్రభుత్వం వైఖరిని ప్రస్తావించడానికి కూడా ప్రయత్నించారు. ఈ రెండు విషయాలకు సంబంధించిన పరిస్థితులు వేర్వేరని, ప్రస్తుతం జరుగుతున్న సమస్యకు దీనికి ఎలాంటి సంబంధం లేదని నేను నిర్మొహమాటంగా చెప్పగలను.

విజయవాడ, నవంబరు 13 : శ్రీ ఎం. భాజీం హుస్సేన్ స్మారక 4 వ బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్లు డిసెంబరు 15 నుండి 19 వరకు విజయవాడలో జరుగుతాయని కార్యదర్శి శ్రీ షేక్ జహీరుద్దీన్ ప్రకటిస్తున్నారు.

క్రికెట్ యోధుడు కర్నల్ సి. కె. మృతి

ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారునికి ప్రధాన మంత్రి ప్రభృతుల జోహార్లు

ఇండోర్, నవంబర్ 14 :

ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు పద్మభూషణ్ కర్నల్ సి. కె. నాయుడు 13 వ తేదీ రాత్రి 1 45 నిముషాలకు ఇక్కడి మరణించారు. ఆయన వయస్సు 72 సంవత్సరాలు.

ఆయనకు ఆరునెలల క్రితం పక్షవాతం వచ్చి మాట పడిపోయింది. మంచం మీద నుంచి లేవడంలేదు. కర్నల్ నాయుడు 1932వ సంవత్సరంలో ఇంగ్లండ్ జట్టులో ఆడిన భారత క్రికెట్ జట్టుకు నాయకత్వం వహించారు. ఆయన ఇంగ్లాండ్‌పై ఏడు అధికార పూర్వకమైన టెస్ట్ పోటీలలో ఆడారు ఆతిథ్యపుడర్ అయిన కర్టిస్ నాయుడు ఉత్తమ బ్యాట్స్‌మన్‌గా పేరు పొందారు. ఆయన ఫస్ట్‌క్లాస్ క్రికెట్ మ్యాచ్‌లలో మొత్తం 73 సెంచరీలు అడారు. మొత్తం 2567 పరుగులు చేశారు. అందులో అత్యధిక స్కోరు 200, 1932లో ప్రదర్శించబడిన విస్టన్ వార్షిక సంచికలో ప్రచురించబడిన అయిదుగురు ఉత్తమ క్రీడాకారులలో ఈయనొకరు. ఈ గౌరవం పొందిన భారతీయులలో ఈయన ప్రథములు.

ఈయనకు భారత ప్రభుత్వం పద్మభూషన్ బిరుదు ఇచ్చి సత్కరించింది. ఈయన సోదరుడు, మాజీ టెస్ట్ క్రీడాకారుడు సి. ఎస్. నాయుడు, సి. కె. నాయుడు మరణించిన విషయానికి ఆయన దగ్గరవున్నాడు.

ఆయన పాత సహచరులైన కెప్టెన్ ముస్తాక్ అలీ, ఎం. జె. జగద్యాలే, జె. ఎస్. ఛాయా, డాక్టర్ ఎస్. కె. కౌరి, ఎ. డబ్ల్యు. హెమ్మాడికర్, మహారాజా యశ్వంతరావు కర్నల్ నాయుడు గృహానికి వెళ్లి ఆయనకు జోహార్లర్పించారు.

సి. కె. నాయుడుకు భార్య ఇద్దరు కొడుకులు, నలుగురు కుమార్తెలు కలరు.

ప్రధానమంత్రి సంతాపం

న్యూఢిల్లీ, నవంబరు 14 : కర్నల్ సి. కె. నాయుడు మృతికి ప్రధాన మంత్రి తమ సంతాపం వ్యక్తంచేస్తూ ఒక సందేశంలో ఇలా పేర్కొన్నారు: "క్రికెట్‌కు కర్నల్ నాయుడు సేవ జగద్విదితం. ఆయన తన ఉత్తమ ఆదర్శం ద్వారా యువతరాన్ని ఉత్తేజ పరచారు. ఆయన మన ఉత్తమ క్రీడాకారులను చాలమందిని తీర్చిదిద్దారు. ప్రేమాస్పదుడైన వ్యక్తి, నిష్పాక్షిక క్రీడాకారుని దేశం కోల్పోయింది."

ముసాక్ అలీ సంతాపం

ఇండోర్, నవంబరు 14 : మాజీ క్రికెట్ టెస్ట్ స్టేయర్ కెప్టెన్ ముస్తాక్ అలీ ఒక ప్రకటన చేస్తూ కర్నల్ నాయుడు తన గురువు అని ఆయన మృతి తనకు దిగ్భ్రాంతి కరిగించిందని అన్నారు. సిక్సర్లు కొట్టడంలో నిపుణుడైన కర్నల్ నాయుడు మృతి క్రికెట్ రంగానికి తీరని నష్టమన్నారు.

భారతీయ మాజీ టెస్ట్ ఆటగాడు పంకజ్ రాయ్, క్రికెట్ కంట్రోలుబోర్డు కార్యదర్శి కార్యదర్శి శ్రీ రామన్, రాజస్థాన్ క్రీడా సంఘం ఉపాధ్యక్షుడు వి. ఎస్. కార్, పెన్షూరు క్రికెట్ సంఘం అధ్యక్షుడు ఎ. ఎ. క్రిస్టోవాసీ, కేరళ క్రీడా సంఘం అధ్యక్షుడు జెస్టీ నెంట్ కర్నల్ బి. వి. రాజా ప్రభృతులు కూడా తమ సంతాపం ప్రకటించారు.

క్రికెట్ కంట్రోలుబోర్డు అధ్యక్షుని సంతాపం

మద్రాస్ నవంబర్ 14—క్రికెట్‌కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ జాత్ ఇలాని తమ సంతాప ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: ఉత్తమ క్రికెట్ క్రీడాకారుడు, సౌమ్యుడు మరణించాడు. ఆయన మృతి క్రికెట్ ప్రపంచానికి తీరనిలోటు. భారత అత్యుత్తమ ఆల్‌రౌండర్ అయిన కర్నల్‌నాయుడు చేసిన తెల్లనారుబట్టు ప్రశాంతంగా కన్నుమూశారు. ఆయన క్రికెట్ ఆటను గురించి నేను చెప్పగల మాటలు ఏమీలేవు. బ్యాట్స్‌మెన్‌గా ఆయన సరి స్కోరు చేయగలవారు చాలా కొద్దిమంది మాత్రమే కలరు. ఆయన బ్యాటింగ్ శైలి చాలా ఆకర్షణీయమైనది. ఆయనవంటి సౌమ్యులైన వ్యక్తులు కేవలం అరుదుగా కనిపిస్తారు. ఆయన ఆడినది క్రికెట్ ఒకటే కాదు. అన్ని ఆటలలోనూ క్రికెట్ ఆయనకు అత్యంత ప్రీతికరమైనది. గత 37 సంవత్సరాలుగా ఆయనతో కలిసి నేను, క్రికెట్ కంట్రోలుబోర్డులోని సహచరులతో పాటు క్రికెట్ అభిమానులతోపాటు సి. కె. మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్నాను.

సి. కె నాయుడు జీవిత విశేషాలు

బొంబాయి, నవంబర్ 14 : క్రికెట్ ప్రపంచానికి "సి. కె." గా పేరు పొందినకర్నల్ కనకయ్య నాయుడు 1895 అక్టోబరు 31 తేదీన నాగపూర్‌లో జన్మించారు. పొడగరి అయిన ఈయన తనకు 62 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు కూడా భారత్ అంతటా క్రికెట్ మైదానాలలో సుపరిచిత వ్యక్తిగా వెలుగొందారు. ఆయన ఒక్క ఇంగ్లాండ్ మాత్రమే పందర్శించలేదు. కాని క్రికెట్ ఆడే అన్ని దేశాలకు ఈయన పేరు ప్రఖ్యాతులు ప్రాకినవి. దబ్బు కీ. శీ. గ్రేస్‌లో పోల్చదగిన వారు. మంచి ధాటిగా, తీవ్రంగా బ్యాటింగ్ చేసే సి. కె. "మాస్టర్ ఆఫ్ సిక్సర్స్"గా పేరు పొందారు.

సి. కె. చరిత్రను భారత్ క్రికెట్ చరిత్రగానే పేర్కొనవచ్చు. ఆయన తన ఏడేండ్ల ప్రాయం నుంచి క్రికెట్ ఆడడం మొదలు పెట్టారు. అప్పటికే భారత్‌లో క్రికెట్ ఆట కూడా బాల్యావస్థలో వుంది. ఆయన క్రికెట్ ఆటలోపాటు వృద్ధి చెందారు. 1957లో ఆయన 62 సంవత్సరాల వృద్ధుడయినప్పుడు ఫస్ట్‌క్లాస్ క్రికెట్ మ్యాచ్ ఆడిన వృద్ధ క్రికెట్ క్రీడాకారుడైనారు.

భారత్‌లో క్రికెట్ ఆటపై ఆయన ప్రభావం అడుగుతనైనది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లోనవో అన్నింటా ఆయనఉన్నత ప్రమాణాలు నెలకొల్పారు. ఆయన బ్యాటింగ్ ఎక్కువ పేరుపొందినా అన్నింటిలోను కూడా నిష్ణాతుడు. ఆయన లెగ్‌బ్రేక్ బౌలింగ్ కూడా చేసేవారు. తర్వాత స్లోస్పిన్నరుగా మారారు.

ఆయన పైదానంలో ఎక్కువైనా ముఖ్యంగా "స్లిప్ ఫీల్డింగ్"లో అద్భుతంగా ఫీల్డ్ చేసేవారు.

బొంబాయిలో జరిగిన క్వాడాంగ్యులర్, పెంటాగ్యులర్ పోటీలలో ఆయన హిందూ వుల తరపున ఆడేవారు.

1935, 1938, 1939లో ఆయన జట్టు కెప్టెన్‌గా కూడా ఉన్నారు. 1934—35 నుంచి 1952—53 వరకు ఆయన మధ్య భారతం రంజీట్రాఫీ జట్టు కెప్టెన్‌గా ఉన్నారు. 1953—54లో ఆంధ్ర తరపున 1956—57లో ఉత్తరప్రదేశ్ తరపున ఆడారు. ఆయన పాల్గొన్న రంజీట్రాఫీ పోటీలన్నింటికీ కెప్టెన్‌గా ఉన్నారు.

ఇదిగాక భారత్‌లో క్రికెట్ కంట్రోలు బోర్డు సెలక్షన్ కమిటీ చర్చలలో ఆయన ప్రాముఖ్యం వహించేవారు. ఆయన ఒకప్పుడు క్రికెట్ కంట్రోలు బోర్డు సభ్యులు. అధ్యక్షులుగా వున్నారుకూడా1952లో ఇంగ్లాండ్ ఫారన్ జట్టు, 1953—54లో కామన్వెల్త్ జట్టుపై ఆడిన భారత జట్టు నిర్ణయించిన క్రికెట్ కంట్రోలు బోర్డుకు ఈయన అధ్యక్షులుగా ఉన్నారు.

సి. కె. నాయుడు మొత్తం 200 సిక్సర్లు కొట్టాడు.26 సెంచరీలు సాగించాడు.ఆయన మంచి టెన్నిస్, హాకీ ఆటగాడుకూడా.మాటలలో మంచి ప్రావీణ్యం ఉంది. (బ్రిడ్జ్, బిలియర్డ్స్) ఆయన ఇతర హాబీలు.

—నిం—

బ్యాంకుల జాతీయం

శ్రీ నిజలింగప్ప వైముఖ్యం

బెంగుళూరు, నవంబరు 14 : బ్యాంకుల జాతీయకరణ, సాధారణ బీమా జాతీయకరణంకు లాగు వ్యతిరేకిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప గల లాగు యిచ్చిన నివేదికలు. ప్రభుత్వరంగంలో గల అనేకమైన సంస్థలు సమర్థంగా పనిచేయడం లేదన్నారు. బ్యాంకులన్ని సమాజపరంగా అదుపు ఉండాలన్న శ్రీ మొరార్జీ దేశాయి లాగు ఏకీభవిస్తున్నామని అయన అన్నారు.బెంగుళూరు ఆర్థికసంఘం సంస్థకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.



మేలిరకం "డస్ట్" టీలలో సాటిలేనిది

లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ

టీతో మీరు కమ్మని, చిక్కని బంగారు ఛాయగల టీ కప్పుల వెంబడి కప్పులు అతి త్వరలో తయారుచేయకలుగునట్లు ఈ పానీయమును మీరే త్రాగి చూడండి. అతిథులకుకూడా యివ్వండి. మీరు తప్పక సంతోషముతో వికసిస్తారు. అవును-మీ ఆనందభరితులైన అతిథులుకూడాను. లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ మేలిరకం టీలలో నిజంగా అద్వితీయమైనది.

లిప్టన్స్ అంటే మంచిటీ

LIPTON

LHGC-476

మీరప పంటలకు ఇంతకు ముందులేని సరిక్రొత్త రకమైన రక్షణ!



టాటా పైసన్ ఉత్పత్తి

రోగోర్ మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి

రోగోర్, అనేక వందలకు ఇంతకుముందులేని సరిక్రొత్త రకమైన రక్షణ నిస్తుంది. ఆకుల, వేళ్ల ద్వారా అది పీల్చుకోంది మొక్క యొక్క పసరు ప్రవాహములోకి పోవును. అక్కడ అది రెండు వారములు వుంటుంది. ఈ సమయంలో మొక్క యొక్క పసరు త్రాగే ఏ చీడ క్రిములైనా నశిస్తాయి. రోగోర్ సురక్షితమైన క్రిమి సంహారిణి—మనుష్యులకు హానికరమైనది కాదు.

టాటా పైసన్ ఇండస్ట్రీస్ అత్యంత విస్తృతమైన, ఆర్థిక ప్రధానమైన క్రిమి సంహారిణులను చేయుదురని భారతీయ వ్యవసాయదారులు పూర్తిగా తెలిసిన విషయమే. భారతదేశములో రోగోర్‌ను తయారు చేయుటకు వారు క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించిరి.

రోగోర్ వాడండి—మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమి సంహారిణి—మీ మిరప పంటల మీద...ఆర్థికపరమైన, మంచి పంటలను పొందుదురని నిశ్చయపరచుకోండి.

ROGOR

TEH.23 R (TA)

● ROGOR is a registered trade mark of Montecatini, Milan, Italy.

భారతదేశమంతటా రాలీస్ ఇండియా లిమిటెడ్ నుండి లభిస్తుంది

శ్రీకాకుళం జిల్లాకు ప్రభుత్వ సహాయం

రివెన్యూబోర్డు సభ్యుడు శ్రీ విఠల్ రావు హామీ

శ్రీకాకుళం, నవంబర్ 14 : శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం, నరసన్నపేట, పాలకొండ, పలాస తాలూకాలలో నెలకొన్న అనావృష్టి పరిస్థితులను పరిశీలించడానికి రెవిన్యూ బోర్డు అంబుడు సభ్యుడు శ్రీ ఎల్. విఠల్‌రావు వచ్చారు. కలెక్టర్ శ్రీ కె. చక్రవర్తి, గంజాం కలెక్టర్ శ్రీ గోవిందరెడ్డి వారివెంట ఉన్నారు.

శాసన సభ్యులు శ్రీ సిమ్మా జగన్నాథం, శ్రీ తాళం సత్యనారాయణ, కింజరాపు కృష్ణమూర్తి, శాసనమండలి సభ్యులు శ్రీ ఎ. బి. వాసుదేవమూర్తి, సమితులు అధ్యక్షులు రెవిన్యూబోర్డు సభ్యుని వెంట 10 వ తేదీన కలుసుకున్నారు. శ్రీకాకుళం జిల్లాలో నెలకొన్న అనావృష్టి పరిస్థితులను వివరించారు.

ముఖ్యంగా కురిసిన వర్షాలవల్ల వెరుపులకింద, కాలువలకింద నాట్లు వేయడం జరిగింది. మూడు నెలలుగా వర్షాలు లేకపోవడం జిల్లాలోని పగంపైరు ఎండి దెబ్బతిన్నది. దానిని పశుగ్రాసంగా ఉపయోగించారు. మిగిలిన పంట ప్రస్తుత అంచనాల ప్రకారం నలుగిట ఒక వంతు మాత్రమే పండాయం లభ్యమవుతోంది. శ్రీకాకుళం జిల్లాను ప్రత్యేక మండలంగా ఏర్పాటుచేసి అక్రమంగా కొనసాగిస్తున్న ధాన్యం రవాణాను నిలుపుదల చేయకపోతే జిల్లా ప్రజలు దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. ప్రస్తుతం కొన్ని ప్రాంతాలలో బియ్యం లభ్యం కావడంలేదు. ముడు శేర్లు గల కుంచం బియ్యం అయితే రూపాయలకు, కుంచం దాగులు రెండు రూపాయలకు విక్రయించడం జరుగుతున్నది. ప్రతి గ్రామంలోను పౌరసరఫరాలు ప్రారంభించవలసి వారు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీలకు, రైతులకు పనులు కల్పించవలసిన్నారు. నీటి వసతులు లేనందున వరుసగా, నారపైరులు నిరుపయోగమైనాయి.

నిత్య జీవితావసర వస్తువుల కోసం వారు తమ ఆస్తిపాస్తులను అమ్ముకొంటున్నారు, నార నరసన్నపేట, కోటబొమ్మాళి, సెక్కరి, పలాస సమితి ప్రాంతాలను రెవిన్యూ బోర్డు సభ్యులు పరిశీలించారు. 50 చోట్ల పైరుల పరిస్థితిని రైతులు వివరించారు వర్షాభావం వల్ల దెబ్బతిని వేసవగ, నార పైరులను శ్రీ విఠల్‌రావు చూశారు.

ప్రభుత్వం పరిస్థితిని పరిశీలించి వెంటనే తోడ్పడుతుందని ఆశిస్తున్నారు.

సమితి అధ్యక్షులు శ్రీ బెండలం వెంకటేశ్వర్లు, శ్రీ ఎ. జగన్నాథం, వి. చిన్నికృష్ణమ్మ నాయుడు, శ్రీ పరమ నాయుడులు రెవిన్యూ బోర్డు సభ్యునికి వినతిపత్రం సమర్పించారు.

17904ఎకరాల పైరులోను 14458 ఎకరాలలో పైరులు ఎండిపోయాయని దానిని పశుగ్రాసంగా వినియోగించడం జరిగిందని ఇచ్ఛాపురం సమితి అధ్యక్షులు శ్రీ బి. వెంకటేశం శర్మ పేర్కొన్నారు. కొబ్బరి మట్టలు రాలిపోతున్నాయి. ఉద్యాన ప్రాంతంలో అరటి తోటలు వాడిపోతున్నాయి. ఆ ప్రాంతాన్ని కరువుప్రాంతంగా ప్రకటించవలసిన్నారు. (పు.ని)

ఎంతో సౌఖ్యముగా గడ్డము చేసుకోండి

పామోలివ్ షేవింగ్ బ్రష్షుకు ప్రత్యేకముగా తయారు చేయబడిన నైలాన్ బ్రష్షులు ఉండుట వలన బ్రష్షు మెత్తగా, సౌఖ్యముగా ఉంటుంది. గడ్డమునకు సబ్బు నురుగు బాగా అంటు కొనేలా యీబ్రష్షు సరిక్రొత్త ఆకారములో తయారుచేయబడినది. దీని పొగపైన ప్లాస్టిక్ పిడి కూడ మీరు పెట్టుకొంటారు—దీనిని పట్టుకొనుట సులభము, శుభ్రపరచుట తేలిక!

సబ్బు నురుగును పట్టుకొనగా, ఏకకాలిగా, పట్టడానికి బ్రష్—చాలా కాలము మన్నుతుంది కూడ!



పెద్దవారూ సౌఖ్యముగా గడ్డము చేసుకొనుటకు రకరకాల ఒక పామోలివ్ షేవింగ్ బ్రష్షును కొనండి

లోహియా స్మారక నిధి సేకరణ వారం

నవంబరు 20 నుంచి : రాష్ట్ర ఎస్. ఎస్. పి. నిర్ణయం

హైదరాబాదు, నవంబరు 14 : నవంబరు 20 నుంచి లోహియా స్మారకనిధి సేకరణవారం జరపవలసి సంయుక్త సోషలిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్‌శాఖ నిర్ణయించినట్టు పార్టీ ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసింది.

ఈ నిధి, సామ్యవాద సోషలిస్టు (స్కూల్ ఆఫ్ సోషలిజం) పరిశోధన వివిధ పనులకు తుందనీ, మొత్తం దేశంలో ఆ పథకానికి కనీసం 10 లక్షలు సేకరించవలని లక్ష్యంగా పెట్టుకోటం జరిగిందనీ తెలుస్తోంది.

డాక్టర్ లోహియా ఏ పరిస్థితుల్లో మృతి చెందినదీ దర్యాప్తు చేయడానికి ఒక ఉన్నతాధికార కమిటీ విచారణకు చేయాలని రాష్ట్ర ఎస్. ఎస్. పి. కమిటీ కోరింది.

అంతకు ముందు, పార్టీకి దేశానికి డాక్టర్ లోహియా సేవలు స్మరించి ఒక తీర్మానం చేశారు.

వాణిజ్య పంటల ఎగుమతికి ఈ ఏడాది మంచి అవకాశం

—కేంద్ర శాఖ అంచనా

న్యూఢిల్లీ, నవంబర్ 14 :

పంట దిగుబడి బాగా వున్నందువల్ల యీ ఏడాది వాణిజ్య పంటల ఎగుమతులకు మంచి అవకాశాలు ఏర్పడాయని వాణిజ్య మంత్రిత్వశాఖ భావిస్తున్నది

పొగాకు ఎగుమతులకు యీ ఏడాది పెట్టుకున్న లక్ష్యం 30 కోట్ల రూపాయలకే గాని యీ పరిమితిని ఎగుమతుల విలువలు అప్పుడే దాటి పోయాయి. నిల్వ వుంచేటందుకు తయారైన ఆహారపదార్థాలు పండ్ల రసాల విషయంలో కూడా ఎగుమతులు పెంపొందుతూ మెరుగైనాయి. వీటివి 5 కోట్ల రూపాయల మేరకు ఎగుమతి చేయాలనిపెట్టుకున్న లక్ష్యం నెరవేరింది. ఇంకా ఎగుమతులకు అవకాశాలు కనపడుతున్నాయి.

కొన్ని ప్రత్యేకరకాల వేరుశనగ ఎగుమతులు మూలంగా పది కోట్ల రూపాయలు ఆదాయం రాగల అవకాశాలున్నాయి. పోయిన ఏడాది యిదే వేళకు 77 కోట్ల రూపాయలు వ్యాపారం మాత్రం చేయగలిగిన తేయాకు యీ సంవత్సరం యింతవరకు 105 కోట్ల రూపాయలను తేగలిగింది.

మంచి పంట వుండటం, విదేశ ఎగుమతి సుంకాలను క్రమబద్ధం చేయడం కారణంగా యీ ఎగుమతులు అభివృద్ధి అయినవని భావిస్తున్నారు. అయితే కొత్త మార్కెట్లను, ఉదాహరణకి అరబ్ రిపబ్లికు, ఇరాన్, జపాన్ దేశాలలో కనుగొనడం జరిగింది. ఈ ఏడాది బాగుగనిపించి ఎగుమతులకు కూడా మంచి అవకాశాలున్నాయిని అంచనా కాని పంట యీ ఏడాది అత్యధికంగా వుండింది కాని కిటా విబంధనల మూలంగా దీని ఎగుమతులను అంతగా పెంచేటందుకు వీలు లేకపోయింది. జపాన్ భారతదేశంనుంచీ కాఫీ కొనడం ప్రారంభించింది.

జీడిపప్పు, లవంగాలు, మిరియాలు విషయములో భారత దేశం బాగా వ్యాపారం చేస్తున్నది.

—:o:—

పోలీసు అధికారుపై వడెర్లదాడి

రాజధానిలో సంఘటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13 : ఈ సహవంలోని పలేనగర్‌లో 11వ తేదీరాత్రి కొందరు వడ్డెర్లు కర్రలతోనూ, రాళ్లతోనూ కొట్టిన ఘటనలో ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరు, ఒక సబ్ ఇన్‌స్పెక్టరు మరి, ఇద్దరు పోలీసు సిబ్బంది గాయపడ్డారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నాయుడును నికింద్రాబాదులోని గాంధీ ఆస్పత్రిలో చేర్చారు.

ఒక చోరీ నేరంలో నేరస్థులను పట్టుకొనడానికి సరంగల్ క్రైమ్ పోలీసు, రాయలు పోలీసులకు చెందిన ఇద్దరు సబ్—ఇన్‌స్పెక్టర్లు, 11 మంది కానిస్టేబుల్స్ నక్కలకు వచ్చారని తెలిసింది. ఒక కాన్‌స్టేబుల్‌ను వడ్డెరులు గుడిసెలప్రాంతానికి పంపారట. వడ్డెర్లు ఆ పోలీసును కొట్టారు. అతణ్ణి రక్షించడానికి కొంతమంది పోలీసులను పంపారు. దుండగులు వారిమీదకూడా రాళ్లతో దాడిజరిపారు. పోలీసు వాహనం విండ్‌స్క్రీన్లను రాళ్లురువ్వి పగలగొట్టారు. ఒక సబ్‌ఇన్‌స్పెక్టరుకు, ఇద్దరు కాన్‌స్టేబుల్స్‌కు గాయాలు తగిలాయి.

ఈ సహవారం సిటీ కంట్రోలురూమ్‌కు అందబేయగానే, తిరుమలగిరి పోలీసుస్టేషన్ నుంచి ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరు, ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, సాయుధ రిజర్వు పోలీసుదళాన్ని తీసుకుని అక్కడకు వెళ్లారు. వారు ఆ ప్రాంతాన్ని సమీపిస్తుండగా, వడ్డెర్లకు అండగా ఉన్న జనం వారిపై రాళ్లురువ్వారు. సర్కిల్ ఇన్‌స్పెక్టరును కర్రలతో బాగా కొట్టారు. చివరకు ఎలాగైతేనేమి పోలీసులు దుండగుల వ్యక్తులను అరెస్టు చేయగలిగారు. సికింద్రాబాదు అసిస్టెంట్ పోలీసు కమిషనర్ దర్యాప్తు జరుపుతున్నారు.

గుంటూరు జిల్లాలో రెండవ పంటకు నీరు

—2½ లక్షల ఎకరాలకు

గుంటూరు, నవంబర్ 14 : గుంటూరు జిల్లా నీటి పారుదల వసరుల సంఘం నిన్న యిక్కడ సమావేశమై జిల్లాలో 2½ లక్షల ఎకరాలకు రెండవపంటకు నీరు సరఫరా చేయాలని నిర్ణయించారు.

కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం సమావేశానికి అధ్యక్షత వహించారు.

కొత్తగూడెం నగరాలలో రిక్రూట్ మెంటు

విజయవాడ, నవంబరు 13 : సేవలో చేరే వారిని, వారికుల నిర్ణయం ఈ నెల 21, 23, 24 తారీఖులలో ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం పట్టణాలలో జరుగనున్నదని తెలియచూశారు. రవీంద్ర నగరంలోని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్ర వైద్య ఉద్యోగుల కోర్కెలు

బుధవారం రచివాలయం ఎదుట ప్రదర్శనలు

హైదరాబాదు, నవంబరు 14 : ఆంధ్రప్రదేశ్ అంతటా చెందిన వైద్య ఉద్యోగులు తమ కోర్కెలు పమ్మతించాలని ఒత్తిడి చేయటానికి, బుధవారం నాడు, సచివాలయం ఎదుట ప్రదర్శనలు, ధారణ జరుపనున్నారు.

శిక్షణా సౌకర్యాలు క్రమబద్ధం చేయటం జీతాల స్కేళ్లలో కొన్ని అవకతవకలను సర్దుబాటు చేయటం, డిమ్కా అలవెన్సు మొదలైనవి వైద్య సిబ్బంది కోర్కెలని రాష్ట్ర వైద్య ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ రాజబహదూర్ గౌడ్ నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

—:o:—

పి.సి.సి.లో రాజమండ్రి వాసికి స్థానం

మంత్రి రామలింగరాజు సూచన

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 13 : రాజమండ్రి పట్టణవాసి అయిన వారికి ప్రదేశ్ కాంగ్రెసులో సభ్యత్వం ఇవ్వడానికి ప్రదేశ్ కాంగ్రెసులో తమ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, దేవాదాయ శాఖమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు తెలియజేశారని తెలుస్తోంది.

—:o:—

అసెంబ్లీ శీతాకాలం సమావేశం రద్దు

సి. వి. కె. రావు విమర్శ

కాకినాడ, నవంబర్ 13 : శాసనసభ శీతాకాలపు సమావేశాన్ని ఈసారి దాటవెయ్యాలన్న ప్రతిపాదనపట, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు ఆశ్చర్యాన్ని, ఆందోళనను వ్యక్తం చేశారు.

శాసనసభ శీతాకాలపు సమావేశం జరగదన్న వార్తలపై వ్యాఖ్యానిస్తూ, ప్రభుత్వం లోపాలతోనూ పెక్కు ముఖ్యసమస్యలపై ప్రభుత్వం దృష్టిని సారల్చేందుకు శాసనసభ్యులకు గల అవకాశాన్ని కూడ చర్చ తొలిపుచ్చుతున్నదని ఆయన పేర్కొన్నారు.

శీతాకాలపు సమావేశాన్ని రద్దుచేయడం ప్రభుత్వం పలాయనవాదంతప్ప మరేమీకాదని ఆయన విమర్శించారు. (యు. ఎన్. ఐ)

—:o:—

విద్యార్థుల సమ్మె

విజయవాడ, నవంబరు 13 : ఉచితంగా విద్య నిరుపయోగమని భారత రాజ్యాంగంలో యున్నదని రాష్ట్ర ఛిన్నాభిన్నంగా తెలంగాణాలో హైస్కూలు విద్యార్థులు సమ్మెబాట పెంచటాన్ని తీవ్రంగా విరసిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రాంత భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ జి. ఎం. టాకాలా, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. రాజా ఒక సంయుక్త ప్రకటన చేశారు.

తలనొప్పి?

అవేదన్

తీసుకొని చిటికిలో పోగొట్టండి

ఆశ్చర్యకరమైన "ఎవెడ్"-కల అవేదన్ తలనొప్పి, జలుబు, ఫ్లూ యితర శరీర నొప్పులను త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా నివారణచేస్తుంది.

SQUIBB SARABHAI CHEMICALS

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు. దీనిని వారి ఉపయోగదారులు కరదీపిక ప్రేమతం రిమెంబర్.

బాధకరమైన పైల్సును కృశింపజేసి, నయం చేసుంది
వ్రణచికిత్స లేకుండా, క్రొత్త విధంగా
దురదను పోగొట్టి, నొప్పిని నివారిస్తుంది

పైల్సు కృశింప జేయడమేకాకుండా, ప్రిపరేషన్-ఎచ్ బాధనేసు, మలవిసర్జన సక్రమం చేయుంగా చేస్తుంది. అమృత వ్యాధిపరిష్కారిణి, దురదను అణచుతుంది. ప్రిపరేషన్-ఎచ్. అక్షిపిచికారీ రూపే, 30 గ్రాములు, 30 గ్రాముల ట్యూబులలో అన్ని మందుల దుకాణాలలోను లభించగలదు.

మూలవ్యాధిగల రోగులకు వివరాలను తెలిపే పత్రికల కూపన్ ఉచితంగా లభించుటకుండి రిజిస్టరు ఈ లోపే వ్రాయండి. అడ్రసు : [illegible] పోస్టు బాక్స్ అండ్ కంపెనీ లిమిటెడ్, పోస్టు బాక్సు 10133, బొంబాయి-1 నిలో

ఇంగ్లీషులో రహస్యపేటికలో, ఇయాక్షన్ ఆఫ్ ఇన్ఫెక్షన్ పద్ధతిలో ఉంచేవి కనుక ప్రిపరేషన్ ఎచ్ పైల్సును కృశింపజేసి, మలవిసర్జనను అసి నొప్పిని నివారించే అద్భుత శక్తి ఈ మందుకు వున్నది.

పైల్సు కృశింప జేయడమేకాకుండా, ప్రిపరేషన్-ఎచ్ బాధనేసు, మలవిసర్జనం సక్రమం చేస్తుంది. అమృత వ్యాధిపరిష్కారిణి, దురదను అణచుతుంది. ప్రిపరేషన్-ఎచ్. అక్షిపిచికారీ రూపే, 30 గ్రాములు, 30 గ్రాముల ట్యూబులలో అన్ని మందుల దుకాణాలలోను లభించగలదు.

మూలవ్యాధిగల రోగులకు వివరాలను తెలిపే పత్రికల కూపన్ ఉచితంగా లభించుటకుండి రిజిస్టరు ఈ లోపే వ్రాయండి. అడ్రసు : [illegible] పోస్టు బాక్స్ అండ్ కంపెనీ లిమిటెడ్, పోస్టు బాక్సు 10133, బొంబాయి-1 నిలో

ఇంగ్లీషు-FH TL

"సుదర్శన్ చిట్ - సౌభాగ్యము నకు రాజమార్గము..."

— సినీతార జయంతి

మీరు కూడా చేరండి...

కారియెత్తున చిట్ ఫండ్ నడుపువారు,

సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు : కాలికట్-2

సెంట్రల్ ఆఫీసు :

సుదర్శన్ బిల్డింగ్స్, కైట్స్ రోడ్, మద్రాసు-14.

ఆంధ్రప్రదేశ్ లో బ్రాంచీలు :- * 4-3-423, బ్యాంకు విధి, [illegible]-1, ఫోన్ : [illegible]

* 5-1-34, శ్రీనివాస మెయిన్ బిల్డింగ్స్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-1, ఫోన్: 73873.

* 13/464, పెద్దాపురం రోడ్, బకింగ్‌హాం పేట్, విజయవాడ-2.

గెలుచుకొనుటకు రు. 50,000

బహుమానములు

ఫిలిప్స్ వేలియంట్ పోటీలో పాల్గొనండి

సరిక్రొత్త విధానముతో కూడిన రేడియోలు!



ఫిలిప్స్ వేలియంట్ 8 వాల్వులు, 4 వేవ్ బాండ్లు. ఎసి మెయిన్.

ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ వేలియంట్ 7 ట్రాన్సిస్టర్ 3 డయోడ్లు 4 వేవ్ బ్యాండ్లు

మొదటి బహుమానము రు. 15,000
2 రెండవ బహుమానములు రు. 5,000 ఒక్కొక్కటి
50 కన్సోలేషన్ బహుమానములు
రు. 500 ఒక్కొక్కటి

గమ. నవంబరు 1967 నుండి 31వ డిసెంబరు 1967 వరకు మధ్యగల కాలములో మీరు ఒక ఫిలిప్స్ వేలియంట్‌ను కొంటే యీ గొప్ప పోటీలో పాల్గొనుటకు అర్హులౌతారు. ఫిలిప్స్ వేలియంట్‌యొక్క ప్రత్యేకాంశములను గమనిస్తే మీరు ఎలాగూ యీ రేడియోను కొనేవారే. అయితే దానిని పోటీ కాలములో కొనుటవలన మీకు దివ్యమైన రేడియో దొరకుటతోపాటు, ఒక గొప్ప బహుమానమును గెలిచే మంచి అవకాశముకూడ ఉంటుంది.

ఈ రేడియో యొక్క ప్రత్యేకాంశములు :

* 'సూపర్ స్క్వేరర్‌లా' కెపాసిటర్‌వలన యితర స్టేషనుల బాధ లేకుండా ప్రోగ్రాములను వినగలరు. తేలికగా స్టేషనులను పెట్టుకోవచ్చును.
* దిన్న రేణువులు క్రమము చేయబడిన లైకోనల్ మేగ్నెట్ తొడస్పేకర్ల వలన స్పష్టముగా, తద్రూపముగా ధ్వని వస్తుంది.
* ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ వేలియంట్‌లో ప్రత్యేకమైన ఆడియో సర్కిటు ఉండుటవలన బ్యాటరీ త్వరగా అయిపోదు. బ్యాటరీ వోల్టేజి తక్కువగా ఉన్నా, ప్రోగ్రాములను బాగుగా వినవచ్చును.

ఇవేకాక. అమ్మకము తరువాత మీకు సత్వరమైన సర్వీసు ఇచ్చుటకు, ఫిలిప్స్ కార్ఖానాలో తరిఫీదు పొందిన దీంతు దేశమంతటా గలరు.

అన్ని విధములా యీ రేడియో మీకు మంచి లేరము! పైగా, మొదటి బహుమానము రు. 15,000/- లేక యితర బహుమానములో ఒక దానిని మీరు గెలుచుకొనే అవకాశముకూడ ఉంది.

నిబంధనలు :

1. మీరు ఫిలిప్స్ వేలియంట్ మెయిన్స్ లేక ట్రాన్సిస్టర్ రేడియోను కొంటే, మీకు ఫిలిప్స్ రేడియో దీంతు ఒక ప్రవేశపత్రమును యిస్తారు. దానిలో యీ రేడియోయొక్క 6 విశేషాంశములు యివ్వబడినవి. వాటి పరుస క్రమమును చూడండి. ఇంకా, దాని దరలోగల యితర రేడియోలు కంటె ఫిలిప్స్ వేలియంట్ ఉత్తమమైనదని మీరు ఎందుకు అనుకొంటున్నారో 25 మాటల లేక తక్కువలో, ఒక వాక్యములో రాయండి.

2. ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ మరియు జె. వాల్టర్ థాంప్సన్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీల ఉద్యోగులు, వారి బంధువులు తప్ప భారతదేశములో నివసిస్తున్నవారందరూ యీ పోటీలో పాల్గొనవచ్చును.

3. అన్ని ప్రవేశ పత్రములను ఇంగ్లీషులో అక్షరములు తెలిసేలా, స్పష్టముగా వ్రాసి పూర్తి చేయాలి. లేకపోతే, వాటిని పరిశీలించడము జరగకపోవచ్చును.

4. ఒకసారి మాకు చేరిన ప్రవేశపత్రములు మొదలైనవి తిరిగి వంపబడవు.

5. నిర్ణయాధికారులందే తుది నిర్ణయము మరియు దానికి అందరూ బద్ధులై ఉంటారు. ఏ ఉత్తర ప్రత్యుత్తరములు జరపబడవు.

6. 15వ. నవంబరు 1967 నుండి 31వ. డిసెంబరు 1967 వర్యు. ఫిలిప్స్‌వారి అధికారము పొందిన రేడియో దీంతు దగ్గర వేలియంట్ రేడియో కొన్నట్లు ఉన్న రేసీపెమోను మీ ప్రవేశ పత్రముతో జతచేసి పంపాలి.

7. ప్రవేశ పత్రములను కవరులో పెట్టి, అందులో కవరుమీద 'వేలియంట్ కంటెస్ట్' అని దాని యీ ఎడ్రసుకు పంపండి. ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్, డ్యాంట్ బాక్స్ బిల్డింగ్, 254.4, దాదా అన్ని మెయిన్ రోడ్, బొంబాయి-25.

8. ఒక బహుమానమునకు ఒకరికి కంటె ఎక్కువ మంది అర్హులైతే, బహుమానపు డబ్బు వారి మధ్య సమానముగా పంచిపెట్టి బహుమతులు.

ప్రవేశపత్రములు పంపవలసిన అఖరు తేది
31వ డిసెంబరు 1967

PHILIPS ఫిలిప్స్ సోనోరామిక్ రేడియో

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-2. Editor S. Sambhu Prasad
Phone Vijayawada 2226 & 2667